# పెరుగుతున్న గోదావరి



2లో..

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 3, సెప్టెంబర్ 2024 16 పేజీలు

# జల ప్రళయం







2 లో..

రాజులకొత్తపల్లి చెరువు కట్ట తెగడంతో రావిరాల చెరువులోకి నీటి ఉధృతి

నీటి ఉధృతికి తట్టుకోలేక తెగిన రావిరాల చెరువు కట్ట

జలదిగ్భంధంలో రావిరాల గ్రామం

ప్రాణాలు కాపాడుకోవడం కోసం డాబాలపైకి ఎక్కిన జనం

భారీ వరదలతో గ్రామం అతలాకుతలం

రావిరాల గ్రామాన్ని సందర్శంచిన మంత్రి సీతక్క, ఎంపి, ఎమ్మెల్యేలతో పాటు జిల్లా యంత్రాంగం

తాత్కాలిక సహాయక చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు మంత్రి ఆదేశాలు

నేడు రావిరాలను సందర్శించనున్న సిఎం రేవంత్‌రెడ్డి..?

నెల్లికుదురు, ప్రభాతవార్త : మండలంలోని రావిరాల గ్రామం జలప్రళయంతో విషాదం నెలకొంది. గత రెండు, మూడు రోజులుగా బారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శుక్రవారం రోజు నిరంతరాయంగా కురిసిన అతిబారీ వర్షానికి మండలంలోని ఆయా గ్రామాల్లో ఆరోజువరకు నీరులేక ఖాళీగా ఉన్న చేరువులు సైతం నిండుకుండలా నిండిన అనందంలో పంటలకు కొదువలేదని యాసంగి, వానాకాలం పంటలు రెండు పండుతాయని, భూగర్బ జలాలు పెరుగుతాయని రైతులు అనందంతో మురిసినపోతున్న తరుణంలో మండలంలోని రాజులకొత్తపల్లి చెరువుకు వచ్చే వరద ఉధృతికి తట్టుకొలేక చెరువుకట్టకు గండిపడి నీరంతా రావిరాల చెరువులోకి వచ్చి చేరింది.

## సబ్సిడీ మాటున గ్యాస్ సిలెండర్ కమర్షియల్ విక్రయాలు!



2లో..

గ్యాస్ సిలీండర్‌లను వ్యాపారులకు విక్రయిస్తున్న పట్టింపేది..?

రూ.1300లకు గ్యాస్ సిలీండర్ విక్రయిస్తున్న దళారులు

తీవ్రంగా నష్టపోతున్న నిరుపేద లబ్దిదారులు

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..!

కాళేశ్వరం, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహలక్ష్మీ పథకం కొంతమంది దళారుల మూలంగా నిరుపేద లబ్దిదారుల చెంతకు చేరడం లేదనే దాన్ని కాళేశ్వరంలో హెచ్‌పి సబ్సిడీ గ్యాస్ సిలీండర్‌లను కమర్షియల్‌గా విక్రయించడంతో తేటతెల్లం అవుతుంది. అధికారులు దీనిపై ఫోకస్ పెట్టకుండా, ఇలాంటి దళారులపై చర్యలు తీసుకోకుండా మిన్నకుండి పోతున్నారు. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా హహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో సబ్సిడీ మాటున గ్యాస్ సిలెండర్‌లను కమర్షియల్‌గా హోటల్ వ్యాపారులకు, ఇతర వ్యాపారులకు అమ్ముకుంటూ కొంతమంది సోమ్ము చేసుకుంటున్నారు.

2 లో..

## ఐదేళ్లుగా డిప్యూటేషన్ పై ఏఏఓ





ఎఫ్‌ఏసీ పేరుతో రూ.9 లక్షలు ప్రజాధనం దుర్వినియోగం

ఏటూరునాగారం ఈఆర్ఓ కార్యాలయంలో సిబ్బంది కొరత

ములుగు అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ ఎఫ్‌ఏసీ ఇంచార్జీగా విధులు

ములుగు/ఏటూరునాగారం, ప్రభాతవార్త : ములుగు జిల్లాలోని ఏటూరునాగారం ఈఆర్ఓ కార్యాలయంలో విధులు నిర్వర్తించే అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ డిప్యూటేషన్‌పై హైదరాబాద్ వెళ్లారు. సదురు అధికారి డిప్యూటేషన్ ఐదేళ్లుగా కొనసాగుతుండటం విడ్డూరంగా ఉంది. డిప్యూటేషన్ కారణంగా ఏఏఓ లేక ఉన్న సిబ్బందికి కార్యనిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధిలేని పరిస్థితిలో ములుగు ఏఏఓ ఏటూరునాగారం ఇంచార్జీగా కొనసాగుతున్నారు. అయితే రెగ్యులర్ పోస్టులో విధులు నిర్వర్తించే ఏఏఓ తన స్వార్ధపూరితం కారణంగా డిప్యూటేషన్‌పై వెళ్లగా ఇంచార్జీగా వేరే అధికారికి ఎఫ్‌ఏసీ మిగతా వారికి ఇవ్వడం వలన మూడు నెలల పాటు రెండు పోస్టుల వేతనం తీసుకుంటున్నారు.

# గర్జించిన వరుణుడు... వరదలో ఓరుగల్లు

**మొదటి పేజీ తరువాయి**

నగరంలోని అంబ్కేర్ సెంటర్ వడ్డెపల్లి, గాంధీనగర్, భవాణినగర్, అశోకకాలనీ, వాజ్‌పయ్‌కాలనీ, నయింనగర్, పోచమ్మకుంట వికాస్‌నగర్, జులైవాడ, ప్రకాష్‌రెడ్డిపేట, గాయత్రికాలనీ, వాసవికాలనీ, కృష్ణకాలనీ, దేశాయిపేట, సంతోషిమాతకాలనీ, శివనగర్, కరీమాబాద్, కాపువాడ, సుధనగర్, కేయూ రోడ్డు సమీపాన గల కాజిపేట జంక్షన్ బస్టాండ్‌తో సహా అన్ని కాలనీలు, జలమయమై చెరువులను తలపిస్తున్నాయి. నగరంలోని ప్రధాన రోడ్లపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలగింది. వరంగల్ – జనగామా– హైదరాబాద్ ప్రధాన రహదారుల్లో నీరు వరదలా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. మధ్యాహ్నం 3గంటల నుండి వర్షం తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. నాలాలు ఉప్పొంగడం, వర్షపు నీటితో పాటు డ్రైనేజీలు, ఉప్పొంగి నదులను తలపిస్తుండటంతో ఓరుగల్లు నగరమంతా నరకంలా తలపిస్తుంది. ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కురిసిన వర్షాలకు నదులను తలపిస్తుండగా నర్సంపేట, పరకాల, మహబూబాబాద్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి, ములుగు, ఏటూరునాగారం, పాలకుర్తి, తొర్రూరు పలు ప్రాంతాలలో అత్యధిక వర్షాపాతం నమోదుకాగా ఆయా డివిజన్‌లలోని గ్రామాలలోని చెరువులు, కుంటలు మత్తళ్లు పోస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ముగ్గురు వరదలో చిక్కుకొని గల్లంతై మరణించినట్లు అధికారులు వెల్లడించారు. ఆత్మకూరు మండలం కటాక్షపురం చెరువు మత్తడి పోస్తుండటంతో ములుగు ప్రధాన రహదారి రాకపోకలు బంద్ అయ్యాయి. వేల ఎకరాల్లో మొక్కజొన్న పత్తి, మిర్చి వరి సాగు నీట మునిగాయి. కొన్ని గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు విరిగిపడటంతో శనివారం రాత్రి ఆదివారం రోజంతా విద్యుత్ లేక అనేక గ్రామాలు అందకారంలోనే ఉన్నాయి. స్థంబాలు విరిగిపడటంతో విద్యుత్ అధికారులు విద్యుత్ మరమ్మత్తులు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారులు, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి నగరంలోని వరద ముంపు ప్రాంతాలను అధికారులను అప్రమత్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు గ్రామాలను, నిండుకుండలో తెగిపోయే దశలో ఉన్న చెరువులను పరిశీలించి సమీక్షిస్తున్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు రిస్కిటీమ్‌లను, ఎన్‌జిఆర్ బృందాలను అధికారులు సిద్దంగా ఉంచారు. వరుణ గర్జనతో ఉమ్మడి జిల్లా అంతా జలమయమైంది. ఎన్నడు లేని విధంగా కుండపోత వర్షం కురియడంతో ఓరుగల్లు నగరమంతా ఎటు చూసినా నీటితో నదులను తలపిస్తున్నట్లు నగర వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలకు గతంలో కూడా ఓరుగల్లు మునగడం తెలిసిందే. కాగా నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని పదే పదే అధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నప్పటికి ఆచరణలో మాత్రం కానరావడం లేదని గతంలో మాదిరిగానే ఈ ఏడు ఓరుగల్లు నీటమునిగిందని, కబ్జాకు గురైన నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని నగరంలో అండర్ డ్రైనేజి సిస్టమ్ ఏర్పాటు చేయాలని వరద ముంపు ప్రాంతాలను గుర్తించి కాలనీలలో నీరు రాకుండా శాశ్వత నిర్మాణ పనులు చేపట్టాలని ఓరుగల్లు నగర వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.





## వరద ముంపులో ఆర్టీసి బస్సు

**నెక్కొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

వరద ముంపులో ఆర్టీసి బస్సు చిక్కుకోవడంతో డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పిన సంఘటన నెక్కొండ మండలంలో ఆదివారం ఉదయం నెలకొంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలోని వెంకటాపురం, తోపనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న లోలెవల్ వంతెనపై నుండి వరద ప్రవాహం పొంగి ప్రవహించింది. ఈ క్రమంలో ఈ మార్గంలో వేములవాడ నుంచి మహబూబాబాద్‌కు వెళుతున్న మహబూబాబాద్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు వరదలో చిక్కుకున్నట్లు స్థానికులు తెలిపారు. శనివారం రాత్రి 9.30గంటల ప్రాంతంలో వరంగల్ నుండి నెక్కొండ మీదుగా మహబూబాబాద్‌కు వెళుతున్న బస్సులో సుమారు 40మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. లోలెవల్ వంతెన వద్ద వరద ప్రవాహం పెరగడంతో డ్రైవర్ శ్రీనివాస్ సమయ స్ఫూర్తితో వ్యవహరించడంతో రెండు కల్వార్టుల మధ్య బస్సు ఇరుక్కుపోయిందన్నారు. అర్ధరాత్రి కావడంతో ప్రయాణికులు ఎటువెళ్లాలో తెలియక ఉదయం 6గంటల వరకు ప్రయాణికులంతా బస్సులో ఉండిపోయారు. అందిన సమాచారం మేరకు సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్‌లు ఘటన స్థలానికి చేరుకొని రక్షణ చర్యలు చేపట్టారు.

**తరలివచ్చిన ఎమ్మెల్యే కలెక్టర్ సీపీ...**

బసుస వరదల్లో చిక్కుకున్న విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, సీపీ అంబర్‌కిషోర్‌ఝాలు ఘటన స్థలానికి చేరుకొని సమీక్షించారు. ప్రయాణికులను తరలించడానికి వీలు కాకపోవడంతో సిమెంట్ లోడ్‌తో వస్తున్న లారీతో బస్సును బయటకు తీయడానికి ప్రయత్నించారు. అయినా వీలు కాకపోవడంతో ప్రయాణికులంతా లారీపైకి ఎక్కి సురక్షితంగా వెంకటాపురం గ్రామానికి చేరుకున్నారు. ప్రయాణికులందరికి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తాత్కాళిక వసతి ఏర్పాటు చేశారు. అలాగే ఎమ్మెల్యే దగ్గరుండి మరోబస్సులో మండల కేంద్రానికి ప్రయాణికులను తరలించారు. అనంతరం మిగతా ప్రయాణికులందరికి భోజన వసతి కల్పించి వారి గమ్యస్థనాలకు తరలించారు. కాగా రాత్రి నుండి ఉదయం వరకు తాము ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని బిక్కు బిక్కుమంటు గడిపామని ప్రయాణికులు వాపోయారు. రాత్రి కావడం, జోరువానతో ఎటు వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో తాము ప్రాణాలతో బయటపడ్డామన్నారు. అలాగే పోలీసు యంత్రాంగం అధికారులు సైతం తమకు అండగా నిలిచారన్నారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించిన ఆర్టీసి బస్సు డ్రైవర్‌ను అధికారులతో పాటు స్థానికులు అభినందించారు. కాగా మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహించడంతో జలదిగ్భంధంలోనే ఉండిపోయారు. కాగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు ఆదేశించారు.

# దంచికొట్టిన వాన...

**మొదటి పేజీ తరువాయి**

వాజేడులో 83.3మిల్లిమీటర్లు, గోవిందరావుపేటలో 80.8మిల్లి మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదయింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలలో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి సీతక్క తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐటిడిఏ ఏటూరునాగారంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరునాగారంలో కంట్రోల్‌రూమ్ సెల్ నెం.6309842395,08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 18004257109ను సంప్రదించండి. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులన మంత్రి సీతక్క ఆదేశించారు. మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ శబరీష్‌లతో కలిసి గోవిందరావుపేట మండలంలోని గుండ్లవాగు, జంపన్నవాగు వరద ప్రవాహాన్ని, తాడ్వాయి మండలంలోని మొండ్యాల తోగు, జలగలంచవాగు, మేడారం జంపన్న వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో 26 సెంటిమీటర్లకు పైగా వర్షపాతం నమోదయిందని ముఖ్యంగా మేడారం తాడ్వాయి రహదారిపై గాలివాన బీభత్సానికి సుమారు 200చెట్లు ద్వంసం అయ్యాయని మరికొన్ని చెట్లు రహదారికి అడ్డంగా పడిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడిందని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రవాణాను పునరుద్దరించడం జరిగిందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం వరదల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశ్యంతోనే రెండు నెలల ముందే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆద్వర్యంలో ముందస్తుగా అధికారులను అప్రమత్తం చేసి, ప్రతి మండలానికి ఫ్లడ్ మానిటరింగ్ కమిటి ఏర్పాటు చేసి స్థానిక తహశీల్దార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎంపిడివో, ఇతర అధికారులతో ఐదుగు అధికారులతో కమిటి ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో పరిస్థితి అదుపులోనే ఉందని ముందస్తు ప్రణాళికల ద్వారా జిల్లా యంత్రాంగం అలర్ట్‌గా ఉందని ప్రజలందరూ స్వీయ రక్షణ పాటించాలని కూలిపోయే ప్రమాదంలో ఉన్న గృహాల నుంచి ప్రజలు అధికారులకు సహకరిస్తూ ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని, వాగు ప్రవహాలను తక్కువ అంచనావేసి ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని వాగుల వద్ద ఉండే అధికారులక సహకరించాలని కోరారు. జిల్లాలో నార్లాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిడుగుపడడం ద్వారా,కాలవపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పశువుల కోసం వెళ్లి బురదగుంటలో చిక్కుకొని మృత్యువాత పడ్డారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ప్రకృతి విపత్తు సమయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవతాదృక్పదంతో సహాయక సహకారాలు అందిస్తూ స్థానిక యువత రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు, ప్రజల ప్రాణాలు కాపాడడంలో అండగా నిలవాలని కోరారు. అలాగే ప్రజలందరూ అత్యవసర పరిస్థితి ఉంటేనే మాత్రమే బయటికి రావాలి అని, అలాగే విద్యుత్ స్థంబాలకు, విద్యుత్ తీగలకు దూరం పాటించాలని కోరారు.





# మరుపురాని నెత్తుటి మరక

**మొదటి పేజీ తరువాయి**

పరకాల పాత తాలుకు ప్రాంతంలో వివిధ గ్రామాల నుంచి యోధులు స్థానిక అమరవీరుల మైదానం (ప్రస్తుతం) దాక కదనోత్సహంతో వచ్చారు. అప్పటి తహసీల్దార్ ఆదేశాలతో వారిపై కాల్పులు జరుపగా 22 మంది అక్కడికక్కడే వీరమరణం పొందారు. మరో 150 దాకా గాయాల పాలయ్యారు. అమృత్‌సర్‌లో జరిగిన మరో జలితున్ వాల్‌చాద్ దూరంతాన్ని పరకాలలో మరుపురాని మరకగా నిలిచింది. తెలంగాణలో నిజాం నిరంకుశ పరిపాలనకు నిదర్శనంగా పరకాలలో నాడు జరిగిన దారుణ మారణకాండ నిలుస్తుంది. భూమి కోసం, భుక్తి కోసం, బానిస బ్రతుకుల నుండి విముక్తి కోసం నిజాం రాజులపై పోరాటం సాగించి రజాకార్ల దాడుల్లో అమరులైన వీరుల రక్తచరిత్రకు నేటికి సరిగ్గా 75 ఏళ్లు, జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించేలా పరకాలలో జరిగిన మారణ హోమం, పోరుగడ్డ మీద పరకాల వీరులు చిందించిన నెత్తుటి జ్ఞాపకమే పరకాలలోని అమరధామం. తెలంగాణ సాయుధ పోరాటంలో నాటి నెత్తుటి చరిత్రపై ప్రత్యేక కథనం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరు ప్రపంచమంతా స్వాతతత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న సమయమది. బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికిపోయింది. తెలంఆణ గ్రామాలలో రజాకార్ల దాష్టీకాలకు అంతులేకుండా పోయింది. దీంతో తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్లకు వ్యతిరేకంగా తెరమీదకు వచ్చింది. ఉద్యమ నేతల పిలుపు మేరకు సెప్టెంబర్ 2వ తేదిన పరకాల తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని నిర్ణయించుకున్న ఉద్యమ నేతలు, ప్రతి గ్రామం నుండి ప్రజలకు పెద్ద ఎత్తున తరళిరావాలని పిలుపునిచ్చారు. పోలీసలు వరంగల్ జిల్లాలో అన్ని సమావేశాలను నిషేధించారు. కాని సమీప గ్రామాల నుండి 1500 మందికి పైగా ప్రజలు భారత జెండాను ఎగురవేయడానికి వచ్చారు. జలియన్ వాలాబాగ్ తరహాలో మారణకాండ సాగించిన రజాకార్లు పరకాల సమీపంలోని గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు పరకాలలోని చాపలబండ వద్దకు చేరుకునే సరికి, అక్కడికి వచ్చిన రజాకార్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. కత్తులు, బరిసెలతో ఉద్యమకారులను వెంబడించి ప్రాణాలు తీశారు నాడు జరిగిన దారుణ మారణ కాండ జలియన్ వాలాబాగ్ ఉదంతాన్ని తలపించేలా జరిగిందని నాటి దృశ్యాలను చూసిన చాలా మంది పెద్దలు ఆనాటి దృశ్యాలను చెప్తుంటే కళ్లు చెబురుస్తాయి.

**చెట్టుకు కట్టేసి ఊచకోత...**

నెలకొరిగిన ఉద్యమకారులు నాటి మారణకాండలో రజాకార్ల కాల్పుల్లో అక్కడికక్కడే 22 మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘనలో 150 మంది గాయాల పాలయ్యారు. కొందరు ఉద్యమకారులను చెట్టుకు కొట్టి మరీ ఉచకోత కోశారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు. ఇళ్లను తగటబెట్టారు. అత్యంత పాశవికంగా రజాకార్లు చేసిన ఈ దురాగతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. నాడు తెలంగాణ సాయుద పోరాటంలో వీరోచితంగా పోరాడిన ఉద్యమకారులు వడ్డేపల్లి వీరయ్య ఆకుతోట మల్లయ్య, రాజ్‌మహ్మద్‌లను రంగాపురంలో చెట్టుకు కట్టేసి ఊచకోత కోసం కాల్చి చంపిన ఘటన నేటికి చాలా మంది మర్చిపోలేదు.

**సజీవంగా మట్టుపెట్టిన కిరాతకులు....**

స్వాతంత్ర్యం కోసం ఉద్యమిస్తున్న తరుణంలో భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం, పరకాల మండలం లక్ష్మీపురం గ్రామాల నడిఒడ్డున రెచ్చిపోయిన రజాకారులు ఉద్యమకారులను సజీవంగా మట్టుపెట్టారు. ఆయా గ్రామాలకు చెందిన ఆకుతోట మల్లయ్య, వడ్డెపెల్లి వీరయ్య రాజ్‌మహ్మద్‌లను గ్రామంలోని ప్రదాన కూడలి వద్ద గల చెట్టుకు కట్టివేసి విచక్షణా రహితంగా ఊచకోత కోసి తుపాకులతో కాల్చి చంపేశారు. రజాకారుల పోరాటంలో మంత్రి కేదారి, పోతుగంటి పెద్దులు, గజ్జి పర్వతాలు, ఆయుదాలపు వీరన్న, మేకల పోచయ్య, బత్తుల సమ్మయ్య, దాచెపెల్లి రాజయ్య, గుందారపు కొమురయ్య, తొనగారి పూర్ణసింగ్, జెలిగెపు మైసయ్య, అలువాల అంకూస్, గిన్నె కట్టమల్లు, కుంట ఐలయ్య, పరకాల పోరుగడ్డపై జరిపిన కాల్పుల్లో మొత్తంగా 15మంది మృతిచెందగా వేలాది మంది క్షతగాత్రులయ్యారు.

# చిట్ ఫండ్ పార్ట్‌నర్ దంపతుల ఆత్మహత్యాయత్నం

## అడ్డుకున్న స్థానికులు
## స్టేషన్‌కు తరలించిన పోలీసులు

ములుగు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని ఓ చిట్ ఫండ్ కార్యాలయం ముందు దంపతులు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన సోమవారం మధ్యాహ్నం జరిగింది. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన తోట నరేందర్, నూనె బిక్షపతి కలిసి గత కొన్నేళ్ల క్రితం లహరి చిట్ ఫండ్ పేరున చిట్ ఫండ్ ప్రారంభించారు. ఇరువురు కలిసి సుమారు రూ. 46 లక్షలు పెట్టుబడిగా పెట్టి వ్యాపారం మొదలు పెట్టారు. ఇందులో తోట నరేందర్ రూ. 22 లక్షలుగా పెట్టుబడి పెట్టారు. వ్యాపారం కొనసాగుతున్న క్రమంలో ఈ ఇద్దరు కలిసి ఒకచోట 12 గుంటలు, మరోచోట 11 గుంటలు భూమిని కొనుగోలు చేశారు. పది సంవత్సరాలు సజావుగా సాగిన చిట్ ఫండ్ వ్యాపారంలో ఇద్దరు పార్ట్‌నర్‌ల మధ్య విబేధాలు వచ్చాయి. దీనితో మే 2023 రోజున సీఏ ఆధ్వర్యంలో చిట్ వ్యాపారంలో లెక్కలు చేసుకున్నారు. ఈ లెక్కల్లో 95 లక్షలు కొంత సమయం పెట్టి ఇస్తానని పార్ట్‌నర్ నూనె బిక్షపతి ఒప్పుకొని ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తోట నరేందర్ లావణ్య దంపతులు తెలిపారు. పెద్ద మనుష్యుల సమక్షంలో ఎన్నో సార్లు కూర్చొని డబ్బులు చెల్లించేందుకు వాయిదాలు పెట్టి,



తప్పించుకు తిరుగుతూ ఇవ్వడంలేదని అన్నారు. విధిలేక వీరిరువురు చిట్‌ఫండ్ కార్యాలయం ముందు భార్య భర్తలు ఇరువురు చెరొక పెట్రోల్ బాటిల్ తీసుకుని ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా అక్కడున్న వారు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై వెంకటేశ్వర్ రావు వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

## ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బద్రునాయక్ మృతి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2013నుంచి 15వరకు ప్రిన్సిపాల్‌గా ఆచార్య జి.బద్రునాయక్ పనిచేసి 2015, ఆగస్టు 31న పదవీ విరమణ చేశారు. బద్రునాయక్ సోమవారం ఉదయం హన్మకొండలోని ఎక్‌సైజ కాలనీలో తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆచార్య బద్రునాయక్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కాలంలో కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ స్వయం ప్రతిపత్తి వచినచంది. అదేవిధంగా బద్రునాయక్ కేయూలో బోధనేతర సిబ్బందిగా చేరి కేయూ చరిత్ర విభాగంలో పీజీ పూర్తిచేసి చరిత్ర విభాగంలో అధ్యాపక వృత్తి చేపట్టారు. అనంతరం పీహెచ్‌డీ పూర్తిచేసి ఆచార్యునిగా పధోన్నతి పొందారు. కేయూలో అనేక పరిపాలన పదవులు సమర్ధవంతంగా నిర్వహించిన పేరు భద్రునాయక్‌కు ఉంది. ఆచార్య భద్రునాయక్ మంచి బోధకుడిగా, పరిశోధకుడిగా, పరిపాలకుడిగా ముఖ్యంగా సౌమ్యుడిగా పేరు గడించారు. భద్రునాయక్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భద్రునాయక్ మృతిపట్ల యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య



మల్లారెడ్డి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది బద్రునాయక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియచేశారు.

# సహకార సంఘం సొత్తు రికవరికి హైకోర్టు సానుకూలం

### -ప్రత్యర్థి పిటిషన్ను రద్దు చేసిన హైకోర్టు
### -మిత్తితో సహా వసూలు చేస్తాం
### -సహకార సంఘం అధ్యక్షుడు శ్రీపతి రవిందర్ గౌడ్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండల కేంద్రములో సహకార సంఘంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. పాలకవర్గ సభ్యులు ఎల్కతుర్తి మండల సహకార సంఘంలో స్వాహా చేసిన డబ్బుల రికవరీకి హైకోర్టు సానుకూలంగా తీర్పును ఇవ్వడంతో పాటు ప్రత్యర్థి దాఖలు చేసి పిటీషన్‌ను రద్దు చేసినట్లు అన్నారు. ఎల్కతుర్తి సహకార సంఘం 2013-2018 సంవత్సరానికి చెందిన పాలకవర్గం హయాంలో అప్పటి చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు, సీఈవో కొమ్మిడి వినయ్, ఎరువులు గోదాం కీపర్ నవీన్ కలిసి సంఘం నుంచి రూ.1,95,11,376 ప్రజల సొమ్మును స్వాహా చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు రూ.7,54,000, సీఈవో వినయ్ రూ.32,41,223 స్వంతానికి వాడుకోవడంతో పాటు ఇద్దరు కలిసి అదనంగా మరో రూ.1,47,56,850 వాడుకున్నాట్లు ఆయన తెలిపారు. అలాగే గోదాం



కీపర్ నవీన్ కుమార్ రూ.9,58,802 స్వాహా చేసినట్లు సంఘం ఆడిట్‌లో అధికారులు ధృవీకరించినట్లు పేర్కొన్నారు. రైతులు సొమ్మును మిత్తితో సహ రకవరీ చేస్తామని అన్నారు. సహకార సంఘంలో సభ్యుల సొమ్మును స్వాహ చేసిన వ్యక్తుల వద్ద నుండి పూర్తి డబ్బులు మిత్తితో సహ రికవరీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, డైరెక్టర్లు ముప్ప మహేందర్, లోకిని సూరయ్య, గాగితాల శ్రీనివాస్, కృష్ణమూర్తి, బరీదుల రాజిరెడ్డి, మంతూర్తి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిన రోడ్డును పర్యవేక్షించిన ఎమ్మెల్యే

సంగెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

గడిచిన రెండు రోజుల నుండి కురుస్తున్న అతి భారీ వర్షాలకు సంగెం మండల పరిధిలోని నార్లవాయి క్రాస్‌రోడ్డు వద్ద తెగిన రోడ్డును సోమవారం రోజున పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పర్యవేక్షించారు. నల్లబెల్లి, మొండ్రాయి గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో కల్వార్టుల కోసం నార్లవాయి క్రాస్‌వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు కురుస్తున్న భారీ వర్షాలకు కొట్టుకపోవడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హుటాహుటిన నార్లవాయి,మొండ్రాయి గ్రామాలకు చేరుకొని కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించారు. దీంతో పాటు కాట్రపల్లి, వెంకటాపూర్ గ్రామాల మధ్య తెగిన బీటి రోడ్డు కూడా తెగడంతో దీంతో సమాచారం అందుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులను త్వరితగతిన చేపట్టాలని అలాగే నార్లవాయి, మొండ్రాయి గ్రామాల పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలకు నియోజకవర్గ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గ్రామాల్లో, పట్టణాల్లో విద్యుత్ స్తంబాలను తకకుండా జాగ్రత్త వహించాలని రైతులు తమ వ్యవసాయ బావుల వద్ద కరెంటు మోటర్లను ఎట్టి పరిస్థితిలో ఆన్‌చేయకపోవడం మంచిదని రైతులు జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. గ్రామాల్లో విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచనలు ఇచ్చారు. ఆయా గ్రామాల్లో ఉండబడిన కుంటలు, చెరువులు తెగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జనగాం రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు కందకట్ల నరహరి, పాక శ్రీనివాస్, మడుత కేశవులు తదితర కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..

రాయపర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :



రాయపర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, సంక్షేమ పథకాలతోపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం రాయపర్తి మండలపార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ మహానీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వైఎస్ఆర్ సంస్మరణ సభలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో వైఎస్ఆర్‌ది మరిచిపోలేని స్థానం అని, సరస్వతి పుత్రులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అందించిన ఘనత డాక్టర్ వైఎస్ఆర్‌దేనని, పాలనలో ప్రజాసంక్షేమం, నిరుపేద ముస్లిం యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రత్యేక రిజర్వేషన్ అనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ఘనత డాక్టర్ వైఎస్ఆర్ దేనని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యనాయక్, పార్టీ పట్టణ అధ్యక్షులు మచ్చ రమేస్, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, కృష్ణారెడినడ, మండల ముఖ్యనాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహ ఆస్పత్రి వారి ఉచిత వైద్యశిబిరం

రాయపర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :




తిరుమలయ్యపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద సోమవారం హన్మకొండ లోని శ్రీ లక్ష్మీనరసింహ ఆస్పత్రి వారు ఉచిత వైద్యశిబిరంను బాలవికాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గుడి రామచంద్రారెడ్డి, పాశం నరోత్తంరెడినడ, వర్థపాక ఎల్లయ్య, బండి కుమార్, మెరుగు రంజిత్‌గౌడ్, గ్రామానికి సంబంధించిన మహిళలు వైద్యశిబిరంలో పాల్గొన్నారు.

## 11న సీల్డ్ టెండర్ బహిరంగ వేలం



కాళేశ్వరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం వద్ద 1.10.2024 నుండి 30.09.2025వరకు షాపు నడుపుకొను హక్కు కొరకు ఈనెల 11న బుధవారం ఉదయం 10గంటలకు కాళేశ్వరం దేవస్థానం వద్ద సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం ఈఓ ఏ.మారుతి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సులభ్ కాంప్లెక్స్ నడుపుకునే హక్కు, ఫోటోలు, చరిత్ర పుస్తకాలు అమ్ముకునే హక్కు, భక్తుల ఫోటోలు తీసుకునే హక్కు, న్యూ కాంప్లెక్స్ షాప్ నె.3లో తేదీ 1.10.2024 నుండి 30.9.2026వరకు షాపు నడుపుకొను హక్కు కొరకు వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా డిపాజిట్ చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందవలసి ఉందునని, వివరములకు దేవస్థాన కార్యాలయంలో గానీ, సెల్ నెంబర్ 9441641455, 9959766587 ద్వారా గానీ సంప్రదించగలరని ఆలయ ఈఓ మారుతి తెలిపారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

-విద్యుత్ శాఖ ఏడి నాగరాజు, ఏఈఈ మేఘనాథ్

కాటారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదానికి ప్రజలు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు, కాటారం ఏఈఈ మేఘనాథ్ తెలిపారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తడిసిన కరెంట్ స్థంభాలను ముట్టుకోవద్దని, చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ లైనుకు తగులుతున్న చెట్లను, విద్యుత్ లైన్‌కు చెట్టుకొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోవద్దని, బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలన్నారు. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, కంప్యూటర్ల యొక్క స్విచ్‌లను ఆఫ్ చేయాలన్నారు. లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉందని అన్నారు. కరెంట్ లైన్ కింద సెల్‌ఫోన్ మాట్లాడుకూడదని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయితే సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

### స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేద్దాం..

మంథని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు

మల్హర్‌రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని అధిక స్థానాల్లో గెలుపొందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంథని అసెంబ్లీ కన్వీనర్, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మల్కా మోహన్ రావు అన్నారు. సోమవారం మండలకేంద్రమైన తాడిచర్లలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యత్వ నమోదుకు 8800002024కు మిస్డ్ కాల్ పద్ధతి ద్వారా సభ్యత్వ నమోదు గురించి వివరించారు. ఈసందర్భంగా మల్కా మోహన్ రావు మాట్లాడుతూ..ప్రపంచంలో అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీయే అని రాష్ట్రంలో లక్షలాదిగా సభ్యత్వాలే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతోందని, మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రాష్ట్రంలో భారాసా పార్టీ ఖతం అయ్యిందని, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ ఉంటుందని, ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రుజువైందని అన్నారు. అందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో సభ్యత్వ నమోదు మండల కో-కన్వీనర్ లింగన్నపేట అశోక్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్‌కే నిషాన్ పాషా, రాళ్లబండి ప్రశాంత్, మల్లెవేణి రమేష్, కోట నవీన్, గాదనవేణి రాజయ్య, మంతెన శ్రావణ్, అంగజాల రాకేష్, కుంట నాగరాజు, చిగిరి సంజీవ్, చొప్పరి తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 17దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించేందుకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లాకు సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, ఈడీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి..

మాజీ జడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య

మహాముత్తారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని మహాముత్తారం మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా వాగులు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాముత్తారం మాజీ జడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య అన్నారు. అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకి రావద్దని వారు ప్రజలకు విన్నవించారు. భారీ వర్షాల కారణంగా అన్ని గ్రామాల వ్యాప్తంగా ఉన్న వాగులు, చెరువులు పొంగి పొర్లుతుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. హెల్ప్‌లైన్ కోసం 90632608, 18004251123నంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు.

## ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు..

మహాముత్తారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలో సోమవారం పొలాల అమావాస్య వేడుకలను రైతులు ఘనంగా నిర్వహించుకున్నారు. దుక్కిటెద్దులను శుభ్రంగా స్నానం చేపించి, కుటుంబ సభ్యులంతా వాటికి పూజలు నిర్వహించి, ఎడ్లకు రంగులు చల్లి సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..హిందు మత విశ్వాసాల ప్రకారం పోలాల అమావాస్యకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. పొలాల అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని వివాహిత మహిళలు తమ సంతానం కోసం, పిల్లల యోగ క్షేమాలను కాంక్షిస్తూ వ్రతాలను ఆచరించడం ఆనావాయితీ అని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకులకు గాయాలు

మల్హర్‌రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన రామిడి సాయిరాం, కామ మహేష్ అనే యువకులు తాడిచర్ల నుండి భూపాలపల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం కమలాపూర్ క్రాస్ వద్ద ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంతో సహ కిందపడిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు అందించిన సమాచారంతో అక్కడికి చేరుకునకన 108సిబ్బంది జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## కోటగుళ్ల గణపేశ్వరునికి లక్ష బిల్వార్చన..

అభిషేకంలో పాల్గొన్న భక్తులు

పొలాల అమవాస్య సందర్భంగా బిల్వ పత్రాలతో అలంకరణ

కోటగుళ్లలో ముగిసిన శ్రావణమాసోత్స వాలు



గణపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస పొలాల అమవాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని చివరి సోమవారం స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం అనంతరం స్వామివారికి లక్ష బిల్వార్చన నిర్వహించి బిల్వపత్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనలు, తీర్థప్రసాదాలను, గాజులను అందజేశారు. చివరి సోమవారంతో కోటగుళ్లలో శ్రావణమాసోత్స వాలు ముగిసాయి.

## ఎల్ఓసీ అందజేత..

మల్హర్‌రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన గద్దం హర్షన్ గత కొద్ది కాలంగా మెడ సంబంధించిన సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు హర్షన్ మెడకు ఆపరేషన్ అవసరమని తెలుపగా సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రూ.2లక్షల50వేల ఎల్ఓసిని మంజూరు చేయించి సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి వ్యక్తిగత సహాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఆపద సమయంలో అండగా నిలిచినా మంత్రి శ్రీధర్‌బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## భారీ వర్షానికి కూలిన ఇల్లు

-సహాయం కోసం బాధితుల వేడుకోలు

మల్హర్‌రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ఓసిపి బ్లాక్-1 డేంజర్ జోన్ పరిధిలో గల దేవర రాజనర్సు అనే నిరుపేద కుటుంబానికి చెందిన ఇళ్లు, గోడలు రాత్రి కురిసిన వర్షానికి ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. ఆసమయంలో ఇంట్లో ఉన్నవారు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే తమకు ప్రభుత్వం న్యాయం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు సంబంధిత అధి కారులను వేడుకుంటున్నారు.



## మరువలేని మహనీయుడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి

### -కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి

*శాయంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేమని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా



ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి మాట్లాడుతూ ఆ మహనీయుని సేవలు చిరస్మరణీయం, పేదల తలరాతను మార్చి చరిత్రలో రామరాజ్యాన్ని కళ్ల ముందు చూపించిన స్ఫూర్తి ప్రధాత, రాజసం కలిగిన మహానేత సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పేదలకు అదుకున్న అపద్భాందవుడు, బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి, ప్రజాసేవలోనే తుది శ్వాస విడిచిన అమరవీరుడు ఉమ్మడి ఆంధ్రదప్రదేషన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ప్రస్తుత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్సార్‌ను స్పూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిందం రవిపాల్, మారపల్లి కట్టయ్య, రాజేందర్, వరదరాజు, మార్కెండేయ, ప్రపంచరెడ్డి, వీరన్న, బిక్షపతి, శంకర్, శ్రీను, కోల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## గట్లకానపర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*శాయంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

మండలంలోని గల్లకనపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004-2005లో పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ



సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. అప్పట్లో వారికి విద్యాభోధన చేసిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. కానీ చదువుకునే రోజుల్లో చేసే అల్లరి వారితో కలిసి ఆడిన ఆటలు, పాడిన పాటలు స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు అవన్నీ ఓ మధురమైనవిగా నెమరు వేసుకున్నారు. అదేవిధంగా తమలాంటి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకున్నారు.

## వైఎస్ సేవలు మరుపురానివి

### -నివాళ్లర్పించిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన సేవలు మరుపురానివని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం 15వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో వైఎస్ చిత్రపటానికి ఎమ్మెల్యే నాయినితో పాటు ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డీసీసీ అద్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు గురించి మాట్లాడాలంటే వైఎస్‌కి ముందు తర్వాత అని చెప్పుకోవాల్సి ఒదేనన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, కూర వెంకట్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బినీ లక్ష్మణ్, నాయిని లక్ష్మారెడ్డి, నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, హనుమకొండ రాజేందర్, రహీమున్నీసాబేగం, తాళ్లపల్లి మేరి, కొంటె సుకన్య, నాంపల్లి ప్రభాకర్, ఎస్.కుమార్‌యాదవ్, రావుల సదానందం, మండల సమ్మయ్య, మహ్మద్ జాఫర్, అన్నేశ్వరపు సురేందర్, కే.సమ్మయ్య, కే.కృష్ణ, సమద్ పాల్గొన్నారు



## రవాణా వ్యవస్థను పునరుద్ధరించడానికి సుడిగాలి పర్యటన చేసిన ఆర్టీసి డిప్యూటి రీజినల్ మేనేజర్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షానికి జలమైన రోడ్లతో నిలిచిపోయిన ఆర్టీసి బస్సుల రవాణాను తిరిగి పునరుద్దరించేందుకు వరంగల్ ఆర్టీసి డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ సుడిగాలి పర్యట చేశారు. ముఖ్యంగా కేసముద్రం సమీపంలో తాళ్లపూసపల్లి వద్ద రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో రైల్వే ప్రయాణికులు కేసముద్రం రైల్వే స్టేషన్లో 6000



మంది ఉండడంతో వారికి రవాణా ఏర్పాటు కోసం రీజినల్ మేనేజర్ డి.విజయభాను ప్రత్యేకంగా హెడ్ క్వార్టర్ నుండి పంపిన 80 బస్సులలో ప్రయాణికులకు దగ్గరుండి ఎక్కించి వారిని వారి గమ్యస్థానాలకు పంపించారు. అలాగే నెక్కొండ వెంకటాపూర్ వాగులో ఆగిన బస్సులను పునరుద్దరించే ఏర్పాటు చేశారు. అక్కడి నుండి మహబూబాబాద్, కంబాలపల్లి, నర్సంపేటకు వెళ్లి అక్కడి నుండి పాఖాల సమీపంలోని అశోకన్‌నగర్ నీటితో రోడ్డు మునిగిపోవడంతో అక్కడ రవాణా వ్యవస్థ కోసం ప్రయాణికులు ఇబ్బందులు తొలగించడానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి తిరిగారు. అలాగే జిల్లాలోని మరికొన్ని ప్రాంతాల్లో తిరిగి వర్షాభావంతో రోడ్ల మధ్యన ఆగి బస్సుల్లోని కొంత మంది డ్రైవర్లకు, కండక్టర్లకు ఆహార ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు ఆర్టీసి రీజినల్ మేనేజర్ డి.విజయభానుకి సమాచారం అందిస్తూ రవాణా వ్యవస్థను పునరుద్దరించడంలో నిమగ్నమయ్యారు. భానుకిరణ్‌తో పాటు తొర్రూరు డిపో మేనేజర్, మహబూబాబాద్ డిపో మేనేజర్, నర్సంపేట డిపో మేనేజర్లు వారి వారి ప్రాంతాల్లో నిలిచిపోయిన రవాణా వ్యవస్థను పునరుద్దరించారు. అలాగే పరకాల, భూపాలపల్లి డిపో మేనేజర్లు కూడ వారి ప్రాంతాల్లో భారీ వర్షాల వనల నిలిచిపోయిన రవాణా వ్యవస్థను పునరుద్దరించేందుకు కృషి చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

పరకాల పురపాలక సంఘం విలీన రాజీపేట గ్రామానికి చెందిన ఓ టీవీ ఛానల్ విలేకరి గువ్వల రాజేష్ తండ్రి రాములు ఇటీవల చెరువులో చేపల వేటకు వెళ్లి మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పరామర్శించి ఆ కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి తనవంతుగా సహాయ సహకారాలు అందించుకుంటూ ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## పరకాల అమరవీరుల త్యాగాలు, బలిదానాలు మరువలేనివి

### -స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం అధ్యక్షుడు రేపాల నరసింహ రాములు

*పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన త్యాగదనులు , అమరవీరులు చిరస్మీరణీయులని, వారి ఆశయ సాధనకు అందరం వారసులమేనని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం అధ్యక్షుడు రేపాల నరసింహరాములు, వయోవృద్దుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు భూసి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పరకాల అమరవీరుల సంస్మరణ దినమును పురస్కరించుకొని స్వాతంత్ర్య సమరయోదుల వారసుల సంఘం, వయోవృద్దుల సంక్షేమం సంఘం,, అమరజీవి కట్టంగూరి నరసింహారెడ్డి సేవా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్మారక భవనం ఆవరణంలోని అమరవీరుల స్మారక శిలాఫలకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం రేపాల నరసింహరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమరవీరుల జ్ఞాపకాలను రెండు నిమిషాలు మౌనం పాటించి, అమరవీరులకు నివాళ్లర్పంచాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 2న పరకాలలో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ ఊరేగింపు కార్యక్రమంలో తాలుకాలోని పలు గ్రామాలకు చెందిన 4000 మంది దేశభక్తులు పాల్గొనగా 20మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజాం పోలీసుల తుపాకి తూటాలకు బలియై రక్తతర్పణం చేసి అమరులయ్యారని, అట్టి అమరవీరుల త్యాగాలు, బలిదానాలు వృదా పోకుండా బావితరాలకు చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య, కోశాధికారి ఎడ్ల సుధాకర్, ఏరుకొండ రామదాసు, జంగేటి సారంగపాణి, బి.సారయ్య, రేగూరి రాఘవరెడ్డి, పోరండ్ల కైలాసం, కట్టంగూరు నరసిహారెడ్డి, సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ముదురుకోల్ల సంపత్, శివ, అలీ, మున్నీసా, సాంబక్క, లక్ష్మీ, దాసరి మల్లికాంబ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

-శివాజీ యువసేన ఆధ్వర్యంలో....

నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన పరకాల యోధులకు శివసేన యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శివాజీ యువసేన గౌరవ అధ్యక్షుడు ఆర్‌పి.జయంత్‌లాల్ మాట్లాడుతూ 1947 సెప్టెంబర్ 2న పరకాలలో జరిగిన త్రివర్ణ పతాక ఆవిష్కరణ, ఊరేగింపు కార్యక్రమంలో పరకాల తాలుకాలోని పలు గ్రామాలకు చెందిన పోరాట యోధులపై నిజాం ప్రభుత్వం జరిపిన మారణకాండలో దాదాపు 20మంది నిజాం పోలీసుల తుపాకీ తూటాలకు బలి అయి రక్త తర్పణం చేసి అమరులయ్యారన్నారు. వేలాది మంది గాయడప్డారని, వారిని స్మరించుకుంటూ పరకాల అమరవీరుల మైదానం, అమరధామంలో నివాల్లర్పించినట్లు పేర్కొన్నారు. వాగి త్యాగాలు బలిదానాలు వృదా పోకుండా భావితరాలకు చిరస్మారణీయంగా నిలిచిపోయేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన కమిటీ సభ్యులు వెల్దండి హేమంత్, ఖాజీం, ఉమమహేశ్వర్, ఆశిత్, శ్రీహాస్, అఖిల్, నిఖిల్, వంశీ, పవన్, సమీర్, ఆదర్శ, సాయిచరణన, బన్నీ తదితరులు పాల్గొన్నారు.





# ములుగు జిల్లాకు వరదల దృష్ట్యా ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలి

కాల్వపల్లి, నార్లపూర్‌లో వరదల్లో పిడుగు పడి మృతి చెందిన
కుటుంబాలకు 50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలి.
మునిగిపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం చెల్లించాలి.
మంత్రి సీతక్కకి విజ్ఞప్తి.
సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్.



***ములుగు జిల్లా, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త :*** ములుగు జిల్లాకు వరదల దృష్ట్యా ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలనీ సిపిఎం నాయకులు గుండెబోయిన రవి గౌడ్ మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉదృతంగా ప్రవహిస్తున్న బొగ్గుల వాగును సందర్శించడం జరిగింది. అనంతరం రవిగౌడ్ మాట్లాడుతూ వరద ప్రాంతాల్లో పంటలు మొత్తం మునిగి పోయాయని తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు సర్వేచేసి ప్రభుత్వం పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. వరద ప్రాంతాల్లో ముంపుకు గురి అయిన గ్రామాలకు మూడు నెలల రేషన్ బియ్యం నిత్య అవసర వస్తువులు అందించాలని కోరారు. తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన పశువుల కాపరి మహేష్, పిడుగు పడి మృతి చెందడం, అలాగే కాల్వపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల మల్లిఖార్జున్ పశువుల కాపరి తోల ఒర్రె దాటుతూ వరదల్లో కొట్టుకొని పోయి మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాలకు తక్షణమే 50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని రవి గౌడ్ కోరారు. ముప్పు ప్రాంతాలలో అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. ముంపు ప్రాంతాల్లో లోలెవల్ బ్రిడ్జిల స్థానంలో హైలెవల్ బ్రిడ్జిల లెవల్ (వంతెనలు) మంజూరు చేయాలనీ రవి గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీనివాస్, అప్పాజీ సన్నీ, తిరుపతి సమ్మి కేసు, గాజే రఘు, టి.రాజు, జాజ నరేష్, గైకాడి సాయి, గైకాడి చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సీజనల్ వ్యాధులతో అల్లాడుతున్న ప్రజలు

-అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరిస్తున్న వైద్యులు
-పరిశుభ్రతను మరిచిన పంచాయతీ అధికారులు
-గ్రామాల్లో విపరీతంగా పెరిగిపోయిన దోమలు
-డెంగ్యూ, మలేరియా టైఫాయిడ్ అంటూ దవాఖానకు పరుగులు



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో సీజనల్ వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారు. దోమలు విపరీతంగా పెరగడం వలన ఇప్పటికే పలు ప్రాంతాల్లో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడుతున్నారు. గ్రామాల్లో ఇటీవల వర్షాలు కురవడంతో రోగ కారకులైన దోమలు, క్రిమి కీటాకాలు వృద్ధి పెరిగింది. దానికి తోడు ఎక్కడ చూసినా తాగునీటి కాలుష్యంతో పాటు గ్రామాల్లో నివాస గృహాల నడుమ మురికిగుంటలు ఏర్పడి దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దానితో ప్రమాదకరమైన జబ్బులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దానితో ప్రతి దావకాన ఉదయం నుండి సాయంత్రం వరకు కిటకీటలాడుతున్నాయి. ముందస్తు జాగ్రత్తలు పాటించకపోతే మూల్యం చెల్లించక తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. మలేరియా, డెంగూ, టైఫాయిడ్ వంటి వాటిపై అవగాహన ర్యాలీలు గ్రామాల్లో ఆశా వర్కర్లతో ఆరోగ్య సూచనలు చేపడితే బాగుంటుందని, లేనియోడల రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉందంటూ వైద్యులు హెచ్చరిస్తున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి వచ్చి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడానికి కూడా సీరియల్ పాటించాల్సి వస్తుంది. మరి ఇప్పటికైనా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఆశ వర్కర్లతో అవగాహన కల్పిస్తూ పంచాయతీ అధికారుల అప్రమత్తం చేసి ప్రతి మురికి గుంట బ్లీచింగ్ వంటి కార్యక్రమాలు చేపడితే తప్ప దోమలను నియంత్రించలేమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ఆశా వర్కర్లు, వైద్యాధికారి స్పందించి ప్రతి గ్రామాల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు.

# వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి

తడిసిన కరెంట్ స్తంబాలు ముట్టుకోరాదు
స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోరాదు
వెంకటాపూర్ సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉదయ భాస్కర్



**వెంకటాపూర్,సెప్టెంబర్2,ప్రభాతవార్త :** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెంకటాపూర్ సీనియర్ ఇన్‌లైన్స్‌పెక్టర్ ఉదయ్ భాస్కర్ అన్నారు. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటర్లు కానీ ముట్టుకోరాదని, విద్యుత్ లైన్‌కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, స్తంభాలకు సపోర్ట్ వైరును తాకవద్దని సూచించారు. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియజేయాలని అన్నారు. పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదని, బయట పెట్టిన లైట్లు నీటితో తడువకుండా చూసుకోవాలని తెలిపారు. కరుంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాని, క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, గాలి దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెనని తెలిపారు. ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలనని, వర్షం పడుచున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను. లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉదయ భాస్కర్ తెలిపారు. కరెంటు లైన్ కింద సెల్ ఫోన్ మాట్లాడకూడదని, ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జెఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎం, లేదా ఏఈ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్టీయుతోనే సాధ్యం


ఎంఈఓగా సురేందర్ సమర్థవంతంగా విధులు
త్వరలోనే పెండింగ్ డీఏలు, పీఆర్సీ ఇప్పిస్తాం
పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి



ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రతీ ఉపాధ్యాయుడి సమస్య పరిష్కారానికి పీఆర్టీయు టీఎస్ సంఘం ముందుండి పనిచేస్తుందని పీఆర్టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ములుగు మండల కేంద్రంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న అనంతుల సురేందర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీపాల్ రెడ్డి మాట్డాఉతూ 38 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో అనేక పదవుల్లో విశిష్ట సేవలు అందించిన సురేందర్ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో పలు సేవలు అందించారని తెలిపారు. అంతేగాక త్వరలోనే డీఏల విడుదల మరియు మెరుగైన ఫిట్‌మెంట్ తో పీఆర్సీ ప్రకటన ముఖ్యమంత్రి చే ఇప్పించే బాధ్యత పీఆర్టీయు సంఘానిదే అని అన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల శ్రేయస్సు కై అనేక జీవోలు తేవడంతో పాటు అనేక ప్రయోజనాలు కల్పించడానికి పాటుపడే సంఘం పీఆర్టీయు టిఎస్ సంఘం మాత్రమేనని అన్నారు. జీవో నెం. 11 మరియు జీఓ నెం. 12 లను సవరించి ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్ఎం ప్రమోషన్ ఇప్పించడంలో సంఘం పక్షాన ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. బీఈడి చేసిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు పీఎస్‌హెచ్ ప్రమోషన్ ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని జోన్ 1 లో మిగిలిపోయిన గెజిటెడ్ హెచ్.ఎం పోస్టులకు కూడా ప్రమోషన్ ఇప్పించడంలో కృషి చేశామని, కాని కొన్ని కారణాల వల్ల ఆగిందని త్వరలోనే సిఎంతో మాట్లాడి పీఎస్‌హెచ్ఎం మరియు గెజిటెడ్ హెచ్ఎం ప్రమోషన్ ఇప్పించడంతో పాటు మెరుగైన హెల్త్ కార్డులను తీసుకుని రావడంతో పాటు వివిధ పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు. ఇట్టి సమావేశంలో పీఆర్టీయుటీఎస్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, అధ్యక్షులు కాసర్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్‌రెడ్డి, జంగాలపల్లి ప్రధానోపాధ్యాయులు సామాల శ్రీనివాస్, వివిధ సంఘాల బాధ్యులు, వివిధ మండలాల ప్రధాన బాధ్యులు వివిధ మండలాల ఎంఈఓ, సంఘాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయుడికి చేయూత

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**



వెంకటాపురం మండలం చిరుతపల్లి గ్రామానికి చెందిన అట్టం కృష్ణమూర్తి వృద్ధ దంపతులు ఇల్లు ఇటవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయింది. బర్లగూడెం మాజీ సర్పంచ్ కొరుస నరసింహమూర్తి ద్వారా విషయం తెలుసుకున్న చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారితో మాట్లాడి గిన్నెలు సెట్ ఒకటి, బరకం దాతల సహకారంతో 25 కేజీల బియ్యం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ దాతల సమకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్లగూడెం మాజీ సర్పంచ్ కోర్స నరసింహమూర్తి, బట్టి విజయ్, గూటం రాధా కృష్ణ, కొప్పుల వినోద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్‌బియ్యం పట్టివేత

దేవరుప్పుల, సెప్టెంబరు2 ప్రభాతవార్త :దేవరుప్పుల మండలం ధరావత్ తండాలోని సోమవారం ధరావత్‌నిమ్మ గృహంలో పదిక్వింటాళ్ల రేషన్ బియ్యం దొరకగా వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపారు. అక్రమంగా రేషన్‌బియ్యం డంప్ చేయడం కానీ, తరలించడం కానీ చేసినట్లయితే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు యాకేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

**- డీజేలకు అనుమతులు లేవు..:**

దేవరుప్పుల మండలకేంద్రంలోని వివిధ ఫంక్షన్‌హాల్ యజమానులకు నోటీసులు అందచేశారు. ఇక మీదట ఫంక్షన్‌హాల్‌లో డీజేలకు ఎలాంటి అనుమతులు ఉండవని, అలాగే లౌడ్‌స్పీకర్‌కు కూడా రాత్రి పది గంటల వరకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని, టపాకాయలకు కూడా ఎలాంటి అనుమతులు లేవని ఎస్ఐ తెలిపారు. ఒకవేళ ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ సృజన్ హెచ్చరించారు.



# ముంచెత్తిన ముప్పు

కొట్టుకు పోయిన రోడ్లతో కకలావికలం

తాడ్వాయి, మొండ్యాల తోగులో రోడ్డు నాశనం

పోయిన రోడ్లకు మరమ్మతులు ఎన్నాళ్లకో

అధికారుల నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలు

కుంగిన జలగలంచ వంతెనతో పొంచి ఉన్న ప్రమాదం



**మేడారం,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** ఉన్నట్లుండి కుండపోతగా కురిసిన వర్షం ముంచెత్తింది. వాగులు, తోగులు పొంగి ప్రవహించి రోడ్లన్నీ కొట్టుకు పోయాయి. భారీ ఎత్తున ముప్పు తెచ్చి పెట్టింది. తాడ్వాయి సమీపంలోని జలగలంచ వాగు పొంగి పొర్లడంతో రోడ్డంతా కొట్టుకుపోయింది. తాటి చెట్టు లోతున కందకాలు ఏర్పాడ్డాయి. దీని సమీపంలోనే మొండ్యాల తోగు వద్ద రోడ్డుసైతం వరదతాకిడికి కొట్టుకు పోయి వాహనాలు నడవలేని విధంగా కందకం ఏర్పడింది. ఇదిలా ఉండగా, వరద తాకిడికి జలగలంచ వంతెన కుంగిపోయి ప్రమాదపు అంచులో ఉంది. పలు మండలాల నుండి ప్రజలు ప్రయాణించాలంటే వాహనాలు వెళ్లలేని విధంగా రోడ్లు ఉండటంతో కకలావికలం అవుతున్నారు. కేవలం తాడ్వాయి నుండి పస్ర మధ్యలోనే దారుణంగా రోడ్లు కొట్టుకుపోయాయి. కేవలం ఆర్టీసీ బస్సులు మాత్రమే వెళ్తున్నాయి. పెద్ద పెద్ద వాహనాలను, లారీలను మేడారం మీదుగా పంపిస్తున్నారు. కొట్టుకుపోయిన రోడ్లకు మరమ్మతు పనులు ఎన్నాళ్లకు చేస్తారో అని పలు మండలాలు, జిల్లా వ్యాప్తంగా ఆ ప్రాంత అధికారులను ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యమే ఈ రోడ్లు కొట్టుకు పోవడానికి కారణమని ఆరోపిస్తున్నారు. గత ఏడాది ఇదే నెలలో రోడ్లు కొట్టుకు పోతే నెల రోజుల వరకు కొట్టుకు పోయిన రోడ్లవైపు అధికారులకు కన్నెత్తి చూడకోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ఈ సారి కూడా అదే పరిస్థితి ఉంటుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పట 'కైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి రోడ్డు మరమ్మతుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. హైవే శాఖ అధికారులు ఈఈ, డీఈలు కొట్టుకు పోయిన రోడ్లను సందర్శించి వెళ్లారు కానీ, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందని పలువురు అంటున్నారు.

# అడవులు కూలడం....కానరాని కళ్లోలం







కూలిన చెట్లను చూసి విస్మయం చెందిన అటవీశాఖ

మేడారంలో సమీపంలో భారీగా తుఫాను బీభత్సం

రోడ్లమీదనే కాకుండా అడవిలో 7.కి.మీటర్ల మేర కూలిన చెట్లు

రాష్ట్రంలోనే కలకలం రేపిన తుఫాను ప్రభావం

ఊహించని విధంగా అడవి నాశనం,అంతులేని వెధ

రాత్రంతా అడవుల్లోనే చిక్కుకున్న భక్తుల అవస్థలు

**మేడారం,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** మేడారం అడవులపై తుఫాను ప్రభావం చూపడం, వేలాది ఎకరాల్లో చెట్లు విరిగి పడటం కలకలం రేపింది. చరిత్రలోనే ఇటువంటి తుఫాను చూసి ఎరుగమని అటవీశాఖ జిల్లా అధికారులే కాకుండా ఇతర శాఖల అధికారులు జిల్లా వ్యాప్తంగా తెలిసిన పలు మండలాల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కుండ పోతగా కురిసిన భారీ వర్షాలకు ఏజెన్సీ అంతా అతలాకుతలమైంది. తుఫానులో గాలి దుమారం బీభత్సం సృష్టించి మేడారం సమీప అడవులపై పడింది. మేడారం నుండి తాడ్వాయి వస్తుండగా 6. వ కి.మీటరు వద్ద నుండి కిలోమీటరు వరకు పెద్ద పెద్ద చెట్లు కూలి పడ్డాయి. దైవ దర్శనం చేసుకొని తాడ్వాయి వస్తుండగా, 200 మంది భక్తుల వాహనాలు అడవిలో చిక్కుకున్నాయి. ఒక వైపు కుండ పోత వర్షం,మరో వైపు చెట్లు విరిగిపడి తాడ్వాయికి వస్తుండగా చెట్లు పడి భక్తుల వాహనాలు అడవిలో చిక్కుకున్నాయి. రాత్రంతా భక్తులు పిల్లా పాపలతో నానా అవస్థలు పడ్డారు.

**కూలిన చెట్లను చూసి అటవీశాఖ విస్మయం :**

తుఫాను బీభత్సం, గాలి దుమారం అడవిపై పడింది. ఇరువైపులా ఎటుచూసినా 5 కిలోమీటర్ల మేర చెట్లు నాశనమయ్యాయి. చెట్ల కొసలు మొత్తానికే విరిగిపడ్డాయి. మొందలు మాత్రమే మిగిలిఉన్నాయి. ఈ విషయం తెలిసిన అటవీశాఖ ఉన్నతాధికారులు డిఎఫ్ఓ, ఎఫ్డీవో విస్మయం చెందారు. అటవీశాఖ మండల స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారులు అంతా కలిసి కూలిన అడవిని సందర్శించారు. రోడ్డు నుండి అడవి అంతా తిరిగి పరిశీలించారు. ఉదయం నుండి సాయంత్రం 5. గంటల వరకు పరిశీలించారు. ఎటు వెళ్లినా ఎంత వరకు నష్టం వాటిల్లిందో వారికే అంతుపట్టడం లేదని తెలిపారు. ఇలాంటి విపత్తు కని,విని ఎరుగమని తెలిపారు.

**రాష్ట్రంలోనే కలకలం రేపిన చెట్లు విరిగిపడటం :**

గత రెండు రోజులుగా కురిసిన పెను తుఫాను ప్రభావం మేడారం అడవులపై భారీగా అడవినష్టపోయింది. అటవీశాఖ అధికారులు ఏ విధంగా పరిశీలించాన అంచనాకు రాలేకపోతున్నారు. రాష్ట్రంలో ఈ సంఘటన కలకలం రేపింది. గాలి దుమారం వస్తే గ్రామాలపై పడితే ఇండ్లు కూలిపోతాయి, జన నష్టం జరుగుతుంది. అదే తరహాలో తుఫాను ప్రభావం అడవులపై పడింది. వందలాది సంవత్సరాల నుండి పెరిగిన పెద్ద పెద్ద చెట్లు కొసలు విరిగి పడటం, భారీగా నష్టంజరిగి ఉంటుంది. అటవీశాఖ అధికారులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు విరిగి పడటం చూసిన వారు కలత చెందారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కృష్ణవేణి,ఎఫెస్వో లింగయ్య నాయక్, మహిళా ఎఫ్ఎస్వో స్వరూపరాణి, పలు గ్రామాలకు చెందిన మిగతా ఎఫ్ఎస్వోలు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల పునరుద్ధరణ పనులను తక్షణమే చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ పనులను సంబంధిత అధికారులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి భారీ అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జనగామ జిల్లాలో జోరు వాన కురిసింది. ఈక్రమంలో జనగామ మండలం లోని వడ్లకొండ రోడ్డు వరద ఉధృతికి కొట్టుకపోగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ నేపథ్యంలో తక్షణమే రోడ్డు పునరుద్ధరణ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల, కుందారం వైపు వెళ్లే వంతెన వద్దగల రోడ్డు, కల్వర్టు వరకు మూలాన కొట్టుకపోగా వాటి మరమ్మతుల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.



## ఏటూర్‌నాగారం వార్త

# నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

శాంతి,భద్రతలకు విఘాతం కలిగించవద్దు


ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. సోమవారం ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 7వతేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని, గణపతి మండపాలను రహదారులపై ఏర్పాటు చేసి రోడ్లు బ్లాక్ చేయవద్దని సూచించారు. మండపాల వద్ద సౌండ్ బాక్స్‌లు రాత్రి 10. గంటల తరువాత ఉపయోగించవద్దని సూచించారు. ఫైర్ సేఫ్టీనిబంధనలను పాటించాలని, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగినా ఆయా కమిటీల వారు బాధ్యతలు వహించాల్సి వుంటుందని సూచించారు. ఏమైనా సమాచారం కావాలంటే 100 కు డయల్ చేయాలని అ న్నారు. శాంతియుత వాతావరణంలో నవరాత్రులు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐశ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, ఆయా కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన వెన్న నర్సయ్య పక్షవాతంతో గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతుండగా, ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు దాతల సహకారంతో రూ.10 వేలు ఆ కుటుంబానికి సోమవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్లడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్ మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదని, దాతల ప్రోత్సాహంతో బాధ్యత మరింత పెరిగిందని, వారి సహకారంతో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ సభ్యులు మల్యాల పవన్,మహ్మద్ మున్నా, వినోద్, రాజేందర్, నాగేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ ఎంపిడిఓగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

**చిట్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** చిట్యాల మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధి అధికారిగా ఎంపిఓ రామకృష్ణ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపిడిఓ జయశ్రీ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లారు. దీంతో జిల్లా అధికారులు ఎంపిఓ రామకృష్ణకు ఇంచార్జ్ ఎంపిడిఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు ఆయన ఇంచార్జ్ ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఎంపిఓ రామకృష్ణ మొగుళ్లపల్లి మండలానికి ఇంచార్జ్‌గా సైతం వ్యవహరిస్తున్నారు.

# చిరుజల్లులో కాలినడకన కొండపైకి

## నక్షత్రమాల విరమణ చేసిన మంత్రి పొన్నం

## కొండపైకి దారితో దేవాలయ అభివృద్ధికి సహకరిస్తా

## సర్వేజనా సుఖినోభవంతు కోసమే మాలాధారణ : మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, ప్రభాతవార్త :
తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయంలో నక్షత్ర దీక్ష విరమణలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. సోమవారం రోజున నక్షత్ర దీక్ష మాల విరమణ అనంతరం వీరభద్ర కొండపైకి వీరభద్రుని నామస్మరణంతో చిరుజల్లులో కాలినడకన వెళ్లి కొండపైన ఉన్న వీరభద్రుడికి ముడుపులు మొక్కలు సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు కోసమే నక్షత్ర మాలాదారణ చేసి 27 రోజులు దీక్షను విజయవంతం చేసినానని వీరభద్ర కొండపైకి వెళ్లే రోడ్డును వీరభద్రుని ఆశీస్సులతో మరమ్మత్తు చేయిస్తానని దేవాలయం చుట్టూ అభివృద్ధి పనుల కోసం సహకరిస్తానని హామీ ఇచ్చారు. కాకతీయుల కాలంలో కొలువైన వీరభద్రుడు రాష్ట్రప్రాంత ప్రజలకు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని వీరభద్రుని అనుగ్రహం ఉంటుందని కొనియాడారు. నక్షత్ర దీక్షకు ఈ ప్రాంత, నాయకులు, అధికారులు, ఆలయ సిబ్బంది సహకరించారని అభినందించారు. ఈ కార్యక్రంలో అతిథులుగా ప్రభుత్వ విప్ ధరంపూర్ ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్, మాజీ హౌసింగ్ మార్కెట్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జంగా రాఘవరెడ్డి, ఒడతల ప్రణవ్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, ఆలయ ఈవో కిషన్ రావు, మంజుల రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, భక్తులు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరలు పాల్గొన్నారు.





# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు తాడిచర్ల విద్యార్థి ఎంపిక

## హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, గ్రామస్థులు



మల్హర్‌రావు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన తిర్రి గ్రీష్మత్ ఆదివారం హనుమకొండలో జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచారు. దీంతో రాష్ట్ర స్థాయిలో జరిగే 13వ లెవల్ చెస్ పోటీలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు. జిల్లాలోని రేగొండ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న గ్రీష్మత్ రాష్ట్ర స్థాయి పోటీలకు అవకాశం దక్కించుకోవడంతో తల్లిదండ్రులు తిర్రి సంధ్య–అశోక్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

# చెరువు నిండింది.. బడి మునిగింది

మరిపెడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
గత మూడు రోజులుగా కురుస్తున్న కంభవృష్టి వర్షం కారణంగా సోమవారం మండలంలోని చిల్లంచెర్ల గ్రామంలోని చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయింది. చెరువు అంచునే ఉన్న జెడ్పిహెచ్ఎస్ పాఠశాల చెరువులో మునిగిపోయింది. పాఠశాల తరగతి గదుల్లోకి నీళ్లు వచ్చాయి. వర్షం కారణంగా పాఠశాలకు తీవ్ర నష్టం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 8,9,10తరగతుల్లో ఉన్న డిజిటల్ క్లాసులు పూర్తిస్థాయిలో చెడిపోయాయి. వాటి నిర్వహణకు ఉపయోగించే బ్యాటరీలో మొత్తం నీటిలో మునిగిపోయాయి. అదేవిధంగా కంప్యూటర్‌లకు వాడే సిపియు, మైక్‌సెట్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసం అయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో పిల్లల కోసం ఉంచిన పుస్తకాలు, నోట్‌బుక్స్ నీటిలో మునిగిపోవడం పిల్లలకు తీరని లోటని అన్నారు. తడిచిన సామాగ్రిని సమకూర్చుకోవడానికి సహకారం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలకు పూర్తిస్థాయిలో ప్రహరిగోడ నిర్మించి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.



# నునావత్ మృతదేహం లభ్యం



మరిపెడ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
మండలంలోని పురుషోత్తమాయగూడెం వద్ద ఆదివారం ఆకేరువాగులో తండ్రి,కూతురు గల్లంతైన విషయం పాఠకులకు విదితమే. ఆదివారం సాయంత్రం కూతురు అశ్విని మృతదేహం లభ్యం కాగా సోమవారం తండ్రి మోతిలాల్ మృతదేహాన్ని రెస్క్యూటీం ఆకేరు వాగు నుండి బయటకు తీశారు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనియాంశంగా కాగా స్థానికులను కంటతడి పెట్టించింది.

# ముంపు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తం చేయాలి..

## గోదావరి వరద ప్రవాహన్ని పరిశీలించిన కలెక్టర్ రాహూల్ శర్మ



కాళేశ్వరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అధికారులకు సూచించారు. సోమవారం మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతిని అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ముంపు ప్రాంతమైన పూస్కుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నదని, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను, ముంపు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎగువ ప్రాంతాలలో వర్షం కురిస్తే గోదావరి ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంటుందని, ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు సమచారాన్ని తనకు తెలియపరుచాలని అన్నారు. గోదావరిలోకి స్నానాలు ఆచరించేందుకు భక్తులను అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వీరభద్రయ్య, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ సూర్య ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సిడబ్ల్యుసి సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఏరియాలో 67శాతం బొగ్గు ఉత్పత్తి

కోల్‌బెల్ట్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా గనులలో గత నెల ఆగస్టులో 67శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు అయినట్లు జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ తెలిపారు. సోమవారం జీఎం కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆగస్టు నెలలో జరిగిన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. గత నెలలో ఏరియాలో 261700 టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా 174641 టన్నులను ఉత్పత్తి చేయగా బొగ్గు రవాణా 68శాతం చేశామన్నారు. కేటికే 1వ గనిలో 21 వేలకు 15164, కేటికే 5లో 21400కు 17877, కేటికే 6లో 15400కు 10455, కేటికే 8లో 23900కు 17578 టన్నులు చేయగా కేటికే ఓసీపీ 02లో 50 వేల టన్నులకు గాను 45925, కేటికే ఓసీపీ 03లో 130000కు 61074 టన్నుల ఉత్పత్తి జరిగిందని వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి పెంచటానికి ఉద్యోగులందరూ సమిష్టిగా పని చేయాలని, ఎస్‌డిఎల్ పని గంటలను పెంచాలని కోరారు. గైర్హాజర్ శాతంను తగ్గించాలని, ఇందుకోసం కార్మికులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు జోతి, సీజే సురేఖ, కావూరి మారుతి, గుండు రాజు, పి శ్రావన్‌కుమార్ పాల్గొన్నారు.

# నేడు మానుకోట సిఎం రాక



మహబూబాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త
గత మూడు,నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లాలో పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరిపెడ మండలంలోని పురుషోత్తమాయ గూడెం వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో దాంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడానికి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాకు రానున్నారు. సిఎం రాక సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్‌లు పురుషోత్తమాయ గూడెం రోడ్డును పరిశీలించారు.

# కాళోజి కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:
ఈ నెల 9వ తేదిన కాళోజి కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్దంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజి కళాక్షేత్రం నిర్మాణం పనులను నగర మేయర్ గుండు సుధారాణి కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్వినితానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కాళోజి కళాక్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైపునా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 9వ తేది నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పివో అజిత్‌రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## పరిపాలన భవన నిర్మిత ప్రాంత పరిశీలన

### సిఎం ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శితో కలిసి మేయర్, జిల్లా కలెక్టర్

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త**

బల్దియా ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న పరిపాలన భవన ప్రాంతాన్ని సోమవారం ముఖ్యమంత్రి ప్రత్యేక వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి మేయర్ సుధారాణితో కలిసి పరిశీలించారు. మేయర్ ఆయనకు భవన నిర్మాణ తీరును వివరించారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండోర్ స్టేడియం గురించి అజిత్ రెడ్డి అడగ్గా స్టేడియంలో షటిల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడలతో పాటు జిమ్ నిర్వహిస్తున్నామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## సహాయక చర్యల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలి

### బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలి

### అధైర్య పడకండి అండంగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు లోతట్టు ప్రాంతాల ప్రజలకు తాను ఉన్నాను అంటూ భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నీట మునిగిన కాలనీలను స్వయంగా సందర్శించారు. నియోజకవర్గ ప్రజలు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరూ అధైర్యపడొద్దని అండగా ఉంటామని ముఖ్యంగా ప్రభుత్వ జిల్లా యంత్రాంగం కూడా ప్రజలందరికి అందుబాటులో ఉండి ఇప్పటికపుడు సహాయక చర్యలు చేపడుతున్నారని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు నగరంలోని ముంపు ప్రాంతాల బాధితులకు అండగా ఉండాలని, సహాయ చర్యల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాగం ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సహాయం కోసం కింద సూచించిన నెంబర్లల్లో 040-21111111, 9000113667 ఫోను నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్ ఎండి ఆయూబ్, అధికారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### నార్లాపూర్ వాగును సందర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



**నడికూడ, ప్రభాతవార్త:**

హన్మకొండ జిల్లా నడికూడ మండలం నార్లాపూర్ వాగును పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులతో సందర్శించారు. భారీ వర్షాలకు ఏ స్తాయిలో నీరు ప్రవహించింది, గ్రామం ముంపు పోయిన తీరును అడిగి తెలుసుకున్నారు. వచ్చే మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు ఇబ్బందులు గురి కాకుండా అధికారులు ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట అధికారులు నడికూడ ఎమ్మార్వో నాగరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌లు సంబందిత అధికారులు నాయకులు ఉన్నారు.





## పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాల సందర్శన

**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త**

ముంపు ప్రాంత బాధితులు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ప్రజలను కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో నగరంలో ముంపునకు గురి అయిన లోతట్టు ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమర్ధవంతంగా ఏర్పాటు చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ విడిఓఎస్ కాలనీ, బాపూజీ నగర్, ఇందిరమ్మ కాలనీ, ఎన్ఎన్ నగర్, బిఎన్ నగర్, ఉర్సు ప్రభుత్వ పాఠశాల, డికె నగర్, తెలంగాణ కాలనీ, మైసయ్య నగర్ ప్రాంతాలను సందర్శించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు బల్దియా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందాలని అధికారులు వారికి మంచినీటి సౌకర్యం, భోజనంతో పాటు బ్లాంకెట్‌లు అందజేస్తారని హెల్త్‌క్యాంపులను కూడా ఏర్పాటు చేస్తారని పరిస్థితుల చక్కబడే వరకు పునరఆవాస కేంద్రాలను బాధితులు వీడ కూడదని భరోసా కల్పించారు. ఉర్సు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్లి రవి, ఇన్‌ఛార్జి ఎస్ఈ రాజయ్య, సిఎంహెచ్ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ శ్రీనివాస్ డిఈలు సంతోష్‌బాబు, సారంగం రాజ్‌కుమార్, ఏఈలు హరి కుమార్, మేనకా మెజామిల్ పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్

### సహాయ చర్యల్లో వరంగల్ పోలీసులు నిమగ్నం

### సురక్షిత ప్రాంతాలకు ప్రజలు తరలింపు



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త**

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. నగరంలోని డివిజన్‌లోని పలు కాలనీలు జలమయ్యాయి. దీంతఓ ముంపు ప్రాంతాల్లో వరద నీరు ఇండ్లలోకి చేరే సరికి మహిళలు, వృద్దులు, పిల్లలతో పాటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలు అధైర్య పడకండి తాము ఉన్నామంటూ వరంగల్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తూ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సహాయ చర్యల్లో నేరుగా ఎసిపి నందిరాం నాయక్‌తోపాటు వరంగల్ పోలీసులు స్వయంగా పాల్గొంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. పోతన నగర్‌లోని ఓ మందిరంలో ఎసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో ముంపు ప్రజలకు దుప్పట్టు పంపిణీ చేశారు. ఈ సహాయ చర్యల్లో స్థానిక రాణాల ఇన్స్‌పెక్టర్లు పి.మల్లయ్య, తుమ్మ గోపి, మచ్చ శివకుమార్, ఎస్ఐలు నవీన్ కుమార్, విఠల్, వెంకన్న, సురేష్, పోలీసు సిబ్బంది డిఆర్ఎఫ్ బృందం పాల్గొన్నారు.





## మండలంలో వరుదలపై మంత్రి సీతక్క ఆరా



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలతో వరుదల ప్రభావం ఏలా ఉందని మంత్రి సీతక్క స్దానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.

సోమవారం మండల కేంద్రం ఇనుగుర్తి మీదుగా వెళ్తున్న క్రమంలో కార్యకర్తలు, నాయకుల కోరిక మేరకు ఎమ్మెల్యే డా.మురళి నాయక్ చొరువతో కాసేపు ఆగి మండలంలో కురుస్తున్న వర్షాల తీరు, వర్షాల వలన వరుదల ఉద్భృతి మొదలైన పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంజి రాజేందర్‌రెడ్డి, చిన్నాల కట్టయ్య, కొట్టం మహేందర్ రెడ్డి, వల్లంల మురళిలు మండలానికి నూతన భవనాలు పోలీస్‌స్టేషన్, మండల కార్యాలయం ఏర్పాటు తదితర విషయాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.

# ఘన్‌పూర్ పీహెచ్‌సీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

– అందుబాటులో లేని వైద్యులపై ఆగ్రహం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత తరుణంలో ఆస్పత్రుల్లో వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నా స్టేషన్‌ఘన్‌పూర్ పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో లేక పోవడంతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో వైద్యులు సరిగా అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతీరోజూ వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలలో సోమవారం నుంచి వారం రోజుల పాటు డ్రై డే కార్యక్రమాన్ని చేట్టాలని మండల ప్రత్యేక అదికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం నుంచి జిల్లాలో వర్షం కాస్త తగ్గుముఖం పట్టడంతో అన్ని మండలాలు, గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు పక్కాగా అమలు చేయాలన్నారు. ఈనేపథ్యంలో ప్రజలు డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ తదితర విష జ్వరాల బారినపడకుండా అన్ని గ్రామపంచాయతీలలో మున్సిపల్ వార్డులలో శానిటేషన్ పనుల్లో భాగంగా మురుగు కాల్వలను శుభ్రం చేయాలని, కాలనీలలో వర్షపునీటి నిల్వలను మురుగు కాల్వలకు మళ్లించాలని, వర్షం ధాటికి రోడ్లపై చేరిన చెత్తను తొలగించాలని, ఫాగింగ్, బ్లీచింగ్ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంబందిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా


పాలకుర్తి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :



ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతీరోజు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి హాజరు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. సోమవారం పాలకుర్తి మండలంలోని కేజీబీవీ వసతిగృహాన్ని, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను కలెక్టర్ సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా వసతిగృహంలో కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు పాటించాలని, విద్యార్థులకు ప్రతీరోజు ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి హాజరుశాతాన్ని పెంచాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహాపంక్తి భోజనం చేవారు. అనంతరం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా వసతి గృహంలోని వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అంతకుముందుగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా పేషెంట్, స్టాఫ్ రిజిస్టర్లను తనిఖీ చేసి రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సరిపడా మందులను నిల్వ ఉంచుకోవాలని, నిత్యం రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట సంబందిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయాలి

రఘునాథపల్లి, సెప్టెంబరు2 ప్రభాతవార్త :



మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన సోమవారం సభ్యత్వ నమోదు ప్రముఖ్ మంద వెంకటేశం యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు-2024 మండల కార్యశాల నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు సోమిడి వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో 54బూతులలో ఒక్కో బూత్‌లో 200సభ్యత్వాల చొప్పున పదివేల సభ్యత్వాలు చేయించడం ద్వారా వచ్చే ఎనినకల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గెలిచే అవకాశం ఉందన్నారు. సభనయత్వ నమోదును మూడు విధాలుగా చేసుకోవచ్చునని వివరించారు. 8800002024గల నంబర్‌కు మిస్డ్‌కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా కూడా సభ్యత్వం నమోదు చేసుకోవచ్చునన్నారు. అదేవిధంగా నమోయాప్, బూత్ అధ్యక్షులు ఇచ్చే ఫారం ద్వారా సభ్యత్వాన్ని నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాల, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కత్తుల లక్ష్మీ, సభయత్వ నమోదు సహ ప్రముఖ్ లు చెవ్వ రాజు, బోళ్లఅకిల్, సీనియర్ నాయకులు తిరుమల్ ప్రసాద్, రంజిత్, వాసుదేవరెడినడ, వెంకటలక్ష్మీ, ధీరావత్‌కిషన్‌నాయక్, అశోక్ పాల్గొన్నారు.

## పరమశివుడికి ప్రత్యేక పూజలు

**రఘునాథపల్లి, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోగల శ్రీ మహాదేవ స్వామి దేవాలయం ప్రాంగణంలో సోమవారం పరమశివుడికి ప్రత్యేకపూజలు నిర్వ హించారు. దీంతో ఆలయం లో పండుగ వాతా వరణం నెలకొంది. అమావాస్య పరమశివుడికి పవిత్రమైన రోజు సోమవారం రావడంతో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్ద ఉపేందర్ గుప్తా రేణుక దంపతుల నేపత్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్‌శర్మ హోమం, అన్నపూజ, ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి, చింతకింది కృష్ణమూర్తి, కూరెళ్ల వేదకుమార్ దంపతులతోపాటు కొన్నెరమ ఆకుల జ్యోతి, ఇంజపూరి రమ, బచ్చు చిరంజీవి గుప్తా, లింగయ్య గుప్తా పాల్గొన్నారు.



## ఈనెల 6న మినీ జాబ్‌మేళ ఇంటర్వ్యూలు..

**జనగామ టౌన్, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** ఉమ్మడి వరంగల్‌జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 6న (శుక్రవారం) మినీ జాబ్‌మేళ ఇంటర్వ్యూలు నిర్వహించబడునని జిల్లా ఉపాధికార్యాలయ అధికారి సిహెచ్.ఉమారాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్‌మేళాను ప్రైవేటు కంపెనీలకు చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 50పోస్టులు (హైదరాబాద్), యస్‌బ్యాంక్, హైదరాబాద్ 20(హైదరాబాద్), ముత్తూట్ ఫైనాన్స్ కార్పోరేషన్20 (హైదరాబాద్, వరంగల్), శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కం.వరంగల్ 30 పోస్టులకు(వరంగల్) సంబంధించిన ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు జాబ్‌మేళా లో పాల్గొన వచ్చునని, అభ్యర్థుల వయసు 22 నుంచి 30ఏళ్ల మధ్య (శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 22 నుంచి 35ఏళ్ల వయస్సు కలిగి) ఉండవలెనని పేర్కొన్నారు. అర్హత ఆసక్తిగల వారు ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ బయెడాట లేదా రెస్యూమ్‌తో పాటు విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో ఉదయం 11గంటలకు ఈనెల 6వ తేదీన హన్మకొండ ములుగురోడ్డులోని బాలికల ప్రభుత్వ ఐటీఐలో జరుగు జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకోసం హెచ్‌డీఎఫ్‌బ్యాంక్, యస్‌బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ కా.కం.లకు సంబందించి 7093168464 నంబర్‌లో సంప్రదించాలని, శ్రీరామ్‌లైఫ్ ఇన్సూరెన్స్ కొరకు 98010027897లో సంప్రదించాలన్నారు.

జనగామ వార్త

## ప్లాస్టిక్ రహిత సమాజంకోసం సహకరించాలి

– అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



**రఘునాథపల్లి, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. సోమవారం గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలోని ఆర్‌వీఎస్ కాంప్లెక్స్ సమీపంలో వరద నీరు వెళ్లకుండా రోడ్డుపై నిలిచి డ్రైనేజీ సమస్య తలెత్తగా గ్రామపంచాయతీ కార్మికులు మరమ్మతులు చేపట్టారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్ డ్రైనేజీ వద్ద జరుగుతున్న పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని, దీంతో ఎక్కడచూసినా ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు కనిపిస్తునానయని, బాటిళ్లు, కవర్లు రోడ్లపై డ్రైనేజీల్లో పడవేయవదనదని, గ్రామపంచాయతీ సరఫరా చేసిన తడి పొడి చెత్తబుట్టల్లో వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాగానే అందులో వేయాలని తెలిపారు. ప్లాస్టిక్ రోడ్డుపై వేస్తే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఇన్‌చార్జి తహీసల్దార్ విమల, ఎంపీఓ వెంకటేశ్వర్లు, జీపీ కార్యదర్శి కవిత, మాజీ సర్పంచ్ పోకల శివకుమారన, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి రోడ్డును పరిశీలించిన అదనపు కలెక్టర్

చిల్పూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :



అధిక వర్షాల దృష్ట్యా పల్లగుట్ట గ్రామపంచాయతీ పరిధిలోని సయ్యద్‌హుస్సేన్‌పల్లె వద్ద పల్లగుట్టనుంచి కొత్తపల్లికి వెళ్లే రోడ్డు దెబ్బతింది. సోమవారం దెబ్బతిన్న రోడ్డును అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సందర్శించి పరి శీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కల్వర్టుపై నడుచుకుంటు వెళ్లేప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని, లోడ్ వాహన దారులు జాగ్రత్త వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, ఆర్ఐ కాల్వల శ్రీనివాస్, జీపీ కార్యదర్శి బాపునాయక్, రైతులు పాల్గొన్నారు.

## చెరువు నుంచి రోడ్డెక్కిన నీళ్లు

**దేవరుప్పుల, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలకేంద్రంలోని గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువు నిండి తూములో నుంచి నీళ్ల రోడ్డు ఎక్కగా పాదచారులు, వాహనాలకు ఇబ్బంది పడ్డారు. ఈవిషయం తెలిసిన దేవరుప్పుల ఎంపీడీవో లక్ష్మీనారాయణ, గ్రామ పంచాయతీ సెక్రటరీ జిలకర వెంకన్న, ఇరిగేషన్ ఏఈ విద్యాసాగర్ సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సాయంతో మోరీని క్లీన్ చేయించి రహదారిపై వాహనాల ఇబ్బందులను తొలగించేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది వీఆర్ఏ మధుసూదన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# రంగాయ చెరువు ప్రాజెక్టు క్రింద గజం జాగ సైతం నష్టపోము

-దివాలకోరు నాయకుల మాటలు నమ్మి ఆందోళనకు గురికావద్దు

-ప్రజాభీష్టం మేరకే నాటి కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టు మంజూరి

-ఆందోళనకు గురికావద్దని ఆయా గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే దొంతి సూచన



నల్లబెల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలంలోని రంగాయచెరువు ప్రాజెక్టు క్రింద ఏ ఒక్క గుంట సైతం ముంపుకు గురికాదని దివాల కోరు రాజకీయ నాయకుల మాటలు నమ్మి ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికావద్దని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ప్రాజెక్టు ఏర్పాటు గత ప్రాజెక్టుల లోటుపాట్లు అనే అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆ కమిటీ దృష్టికి తీసుకెళ్లిన అంశాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి ఎమ్మెల్యే దొంతిపై బురదజల్లే ప్రయత్నం చేశారంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన రుద్రగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాభీష్టం మేరకు గోదావరి జలాలను రామప్ప మీదుగా రంగాయచెరువు, ఎర్రాయచెరువులకు మళ్లించి తద్వారా నల్లబెల్లి, నర్సంపేట, దుగ్గొండి, ఖానాపురం మండలాల్లోని 36 ఎకరాల వ్యవసాయ భూమికి సేద్యానికి అనుగుణంగా 330 కోట్ల రూపాయలతో రూపకల్పన చేస్తే దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కావాలనే వక్రీకరించి ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడంతో పాటు గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉన్నటువంటి పైపులను కొత్త బడ్జెట్ పేరుతో అక్కడక్కడ ఏర్పాటు చేసి రవరింగ్ సిస్టమ్ పేరుతో కాలయపన చేయడంతో పాటు రంగాయ చెరువు రిజర్వాయర్‌ను అసంపూర్తిగా చేశారని ఆయన దుయ్యబట్టారు. ఇటీవల ప్రాజెక్టుల రూప కల్పన గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల లోపాలను సరిచేసేందుకు ప్రజాభిప్రాయం మేరకు చేపట్టబోయే పనులపై ఇటీవల రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాను రంగాయ చెరువు ప్రాజెక్టుకు సంబంధించిన పనులను అసంపూర్తిగా ఉండటం తో పాటు దానికి సంబంధించిన ఆయకట్టు సరిగ్గా లేకపోవడం సేధ్యానికి అందించే కాల్వలు సరిగ్గా నిర్మించకపోవడం అనుకున్న అంచనాకు అనుగుణంగా ఐదు మండలాలకు సాగునీరు అందక పోవడం లాంటి సమస్యలను తెలియ జేయడం జరిగిందని ఎమ్మెల్యే దొంతి పేర్కొన్నారు. దీనిపై జరిగిన విషయాన్ని దోబూచిగా చూపుతూ వక్రీకరించి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తమ అనుచరులు మేడపల్లి, ఆసరవెల్లి, కొండాపూర్, మూడుచెక్కలపల్లి, ఎర్రచెరువు గ్రామాల ప్రజలకు తప్పుడు సమాచారాన్ని అందించి తనపై బురదజల్లే ప్రయత్నం చేయడంలో భాగమే దిష్టిబొమ్మ దహనం, శవయాత్ర నిర్వహించడం పరిణామలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటాడే తప్పా ప్రజలను మోసం చేసే నైజం తప్పుడు సమాచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు తన రాజకీయ జీవితంలో ఎన్నడు చేయలేదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత గ్రామాల ప్రజలు ఇలా తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై తనపై బురదచల్లే ప్రయత్నం చేసిన పార్టీ నాయకులకు తగిన బుద్ధిచెప్పాలి ఆయన కోరారు. సంబంధిత గ్రామాల ప్రజలు సమన్వయం పాటించి పూర్తిగా నిజం తెలుసుకోవాలని అదేవిధంగా ప్రజలు, రైతుల అభీష్టం మేరకే ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతాయని వారు అభిష్టానికి విరుద్ధంగా ఏ పనులు జరుగవని ఆయా గ్రామాల ప్రజలకు ఆయన హామి ఇచ్చారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుంటు పడిన రంగాయచెరువు పనులను పూర్తి చేస్తామే తప్పా ఏ ఒక్కరికి నష్టం వాటిల్లే పని చేయ బోమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, నర్సంపేట డివిజన్ స్థాయి నాయకులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి

నర్సంపేట, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త

మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీంద్రరావు పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని ముఖ్యంగా పేద ప్రజల ఆశాజ్యోతిగా నిలిచాడని అన్నారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలన కాలంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, 108 అంబులెన్స్, జలయజ్ఞం, రైతులకు రుణమాఫీ వంటి కార్యక్రమాల ఈరోజుకు ప్రజల గుండెల్లో నిలిచాయని అన్నారు. రాజశేఖర్ రెడ్డి పరిపాలన భవిష్యత్తు తరాలకు ఆదర్శమని వారి మార్గంలో నడుస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, నర్సంపేట పట్టణ మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, వరంగల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పద్మాభాయ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, మాజీ మండల వైస్ చైర్మన్ చింతల సాంబరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్, రతన్ కుమార్, మాదాసి రవి, గుంటి వీరప్రకాష్, రమ, ప్రసన్న, శ్రీనివాస్, సునీత, లక్ష్మి, బాబురావు, రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేటలో....

దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి వేడుకలు చెన్నారావుపేట మండల కేంద్రంలో సోమవారం ఘనంగా జరిగాయి. 15వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలే నేటికి కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్, మండల నాయకులు జోరు వీరయ్య, బొంత శ్రీనివాస్, కుండె కుమారస్వామి, లక్క రాజు, కూస సుదర్శన్, మెంతుల రమేష్, దొంతి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కుమారస్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతోటి నర్సంపేట మున్సిపాలిటీ 24వ వార్డు ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని 24వ వార్డులో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి, డాక్టర్ అరుణ్, డాక్టర్ నాగమణి, ఏఎన్ఎం సునీత, ఆశ మంజుల, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతే తప్పితే దయచేసి ఎవరూ బయటికి వెళ్లకూడదు అని దార్ల రమాదేవి కోరారు.






# వర్ధంతి వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ తండ్రి కీ.శే.పెండెం ఆనంద్ మొదటి వర్ధంతి సందర్భంగా నర్సంపేట పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో పెండెం ఆనంద్ ప్రథమ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటి డీఎంహెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది, రికార్డులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గుణ్యా లాంటి వ్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడకుండా కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు పలిగిన పెంకులు, సీసాలు, టైరు ముక్కలను, కొబ్బరి చిప్పలను ఉంచుకోవద్దన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేశారన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట రోడ్‌లో గల జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్, కార్యకర్తలు, ముఖ్య నేతల సమక్షంలో చిన్నారులతో కేక్‌కట్ చేయించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నేతలు ఒర్సు రాజేందర్, గంగుల రంజిత్, బొబ్బ పృథ్వీరాజ్, ఉడుగుల క్రాంతి, షేక్ హుస్సేన్, అరుణ్, కృష్ణ, కార్తీక్, లహరి, మిలాస్, నాగరాజు, రవి, కుమార్, రాజు, ముబీస్, వివిధ గ్రామాల జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి** గణపతి నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్, మున్సిపాలిటీ, మత్స్యశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ మాట్లాడుతూ..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. గణపతి నిమజ్జనం జరిగే చెరువులు, వాగులు, గోదావరి నది వద్ద పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. అవసరం మేరకు తాత్కలిక సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. మత్స్యశాఖ ద్వారా గజీతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్యఆరోగ్య శాఖ ద్వారా అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా గణపతి మండపాలకు విద్యుత్ అనుమతులు జారీ చేయాలని, విద్యుత్ తీగల కింద, విద్యుత్ స్థంభాల పక్కన మండపాలు ఏర్పాటు చేయకుండా నియంత్రణ చేయాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శుల ద్వారా గ్రామస్థాయిలో ప్రలజకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కాళేశ్వరం



గోదావరి వద్ద వినాయక ప్రతిమలు నిమజ్జనం జరిగే చోట క్రేన్‌లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య రాకుండా చూడాలన్నారు. మండపాల నిర్వాహకులకు నిమజ్జన ప్రక్రియపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించుటకు ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మండపాల వద్ద ప్లాస్గిక్ వినియోగించకుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యర్థాలు వేసేందుకు తప్పనిసరిగా డస్ట్‌బిన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, డిపీఓ నారాయణ రావు, మత్స్యశాఖ అధికారి అవినాష్, అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఆర్డీఓ మంగిలాల్, డిఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్ రెడ్డి, సిఐలు నాగార్జున రావు, రామచందర్ రావు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



## ప్రజల పక్షాన నిలబడాలి

భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త



భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్పందించి తగు సహాయం చేయాలని ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న టీం సభ్యులను ఆదేశించారు. సోమవారం క్యూ న్యూస్ ఆఫీస్‌లో ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నను జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం అద్యక్షుడు రవి పటేల్ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. ఇటివల కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజాజీవనం అస్తవ్యస్తం అయిందని, టీం సభ్యులు వారికి అండగా ఉండాలని కోరారు.

# విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం



భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త

అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా టీజీ ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి సర్కిల్‌కు నియమించిన నోడల్ ఆఫీసర్ బి భీకమ్‌సింగ్ విద్యుత్ సరఫరాపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ క్షేత్ర స్థాయిలో సిబ్బంది, అధికారుల సమన్వయంతో విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తున్నట్లు ఎస్ఈ బి మల్హార్ నాయక్ తెలిపారు. చెట్లు విరిగి స్థంబాలపై పడటంతో 223 పోల్స్, 9 ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయన్నారు. వరదల వల్ల నీట మునిగిన సబ్‌స్టేషన్‌లు పిడుగులు పడి దెబ్బతిన్న చోటమరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని అన్నారు. భారీ వర్షాలతో కోటి అరవై లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని అన్నారు. విద్యుత్ సామాగ్రి సరపడా అందుబాటులో ఉందని, 24 గంటల పాటు క్షేత్ర స్థాయిలో విద్యుత్ సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉన్నారని, ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ విద్యుత్ సరఫరాను మానిటర్ చేస్తున్నామని తెలిపారు. కుండపోత వర్షంలో సైతం సిబ్బంది విద్యుత్‌కు అంతరాయం ఏర్పడిన వెంటనే పునరుద్ధరణ పనులు చేపడుతున్నందున వారిని ఈ సందర్భంగా అభినందించారు. వినియోగదారులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ స్థంబాలు ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోరాదని సూచించారు. స్వీయ నియంత్రణ ముఖ్యమని ఎట్టి పరిస్థితులలో విద్యుత్ మరమ్మతులు చేపట్టరాదని కోరారు. విద్యుత్ అంతరాయం, మరే ఇతర సమస్యలు ఉన్నచో వినియోగదారులు 7901628364లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912, 18004250028కు కాల్ చేసి పిర్యాదు చేయాలని ఎస్ఈ మల్హార్ నాయక్ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని భూపాలపల్లి మున్సిపాలిటి 24వ వార్డు కౌన్సిలర్ సిరుప అనిల్ అన్నారు. సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలో ఇంటింటికి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సిరుప అనిల్ మాట్లాడుతూ భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి, జెన్‌కో వలన కాలుష్యం ఎక్కువగా ఉన్నందున పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వారి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఇర్ఫాన్, కాంగ్రేస్ పార్టీ వార్డు అద్యక్షుడు కేవి అశోక్, నాయకులు ఉప్పుగల్ల కిషోర్‌రెడ్డి, నాగుల రాజిరెడ్డి, మహ్మద్ సాబీర్‌ఖాన్, మిరియాల శ్రీనివాస్, మేనం తిరుపతి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9నుండి 12వరకు ఎంపిక శిభిరాలు

**-జిల్లా సంక్షేమాధికారి కే.చిన్నయ్య**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్, మహాముత్తారం, చిట్యాల, భూపాలపల్లి మండలాల్లోని సదరం ధృవీకరణ పొందిన దివ్యాంగులకు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో శారీరక దివ్యాంగులకు అవసరమయ్యే బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్, కాలిఫర్స్ కృత్రిమ కాళ్లు, వినికిడి మిషన్‌లు, వీల్ చైర్లు, స్టిక్స్ అందజేయడానికి జిల్లాకేంద్రంలో ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎంపిక శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమాధికారి కే.చిన్నయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. బ్యాటరీ ట్రై సైకిల్ కోసం సదరం సర్టిఫికెట్ పొంది వారీరక దివ్యంగా దిగువ అవయవాలలో కాళ్లలో తీవ్ర వైకల్యం 80%కలిగి ఉండాలని, ఎగువ అవయవాలలో రెండు చేతులు సాధారణ స్థితిలో ఉండి వాహనం నడపగలిగే వాహనం శక్తి సామర్థ్యం ఉండి, 16సంవత్సరాల పైబడి ఉండి, రూ.2,70,000లోపు సంవత్సర ఆదాయం ఉండాలని, తెలంగాణ ప్రభుత్వం చేత ఇది వరకే మూటరైజ్డ్ వాహనం పొందిన వారు బ్యాటరీ ట్రై సైకిల్ పొందుటకు అర్హులన్నారు. కాలిపర్స్ పొందడానికి వారీరక దివ్యాంగులకు దిగువ అవయవాల కాళ్లలో పోలీయో, మస్తిష్కము, పక్షవాతము కలుగిన వారు అర్హులన్నారు. కృత్రిమ అవయవాలు పొందేందుకు దివ్యాంగులకు కాళ్ళు తొలగించబడిన వారు అర్హులన్నారు. పైన సూచించిన శారీరక దివ్యాంగ అభ్యర్థులు తమ కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, సదరన్ ధృవీకరణ పత్రం, 3పాస్ ఫోర్ట్ సైజ్ ఫోటోలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో నేరుగా లేదా 9652311804నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా రవీందర్



**చిట్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** మున్నూరు కాపు సంఘం చిట్యాల గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా అల్లం తిరుపతి, ఉపాధ్యక్షులుగా ర్యాకం రవీందర్, ఆకుల ఆదిరెడ్డి, కోశాధికారిగా ఆకుల హరీష్, కార్యదర్శులుగా సాదుల రవీందర్, కోడెల అశోక్, గాజే రవీందర్, ప్రచార కార్యదర్శిగా ఆకుల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సాంభయ్య, కోడెల నరేష్, సాదుల రాజు, కోడెల మహేష్, గౌరవాధ్యక్షుడిగా అల్లం రవీందర్, ముఖ్య సలహాదారులుగా కోడెల రాజమల్లు, శేరి రవీందర్, ఆకుల ఐలయ్య, కోడెల రవీందర్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీకి సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## శతాధిక వృద్ధురాలు మల్లమ్మ మృతి



**చిట్యాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు తీగల మల్లమ్మ(110) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. మల్లమ్మ కుటుంబంలోని మూడు తరాలను చూసిందని గ్రామస్థులు పేర్కొన్నారు. మల్లమ్మ మాజీ సర్పంచ్ తీగల సారయ్య తల్లి కావడంతో మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ సర్వ ఉమా, పిఏసిఎస్ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పలువురు గ్రామస్థులు మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన చైర్‌ఫర్సన్

భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి పడి గాయపడిన కుమారస్వామికి భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి తన వంతు ఆర్థిక సహాయంను అందజేశారు. పట్టణంలోని 27వ వార్డు జవహర్‌నగర్‌లో నివాసం ఉంటున్న రజక కులస్తుడు పున్నం కుమారస్వామి బిల్డింగ్‌పై నుండి గాయపడగా గాయాలు కావటంతో స్పందించిన వైస్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి సోమవారం రూ. 5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అద్యక్షుడు వైనాల శోభన్‌బాబు, రజక సంఘం నాయకులు కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్



గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:

మానవతా విలువలకు కట్టుబడి బడుగు బలహీన వర్గాల, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహనేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి అని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. వైఎస్సార్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మండలకాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నిరుపేదల కోసం అహర్నిషలు శ్రమించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, రైతులకు ఏకదాటిగా రుణమాపి ప్రకటించి అభ్యున్నతికి కృషి చేసిన రైతుబాంధవుడు, ఆరోగ్యప్రధాత, పేదప్రజల పెన్నిదిని అన్నారు. ఆనాడే పేదవాడి సొంతింటి కలనెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఆయన ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు పునరంకితం కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కోల కుమార్‌గౌడ్, లెనిన్, తోడేటి శ్రీనివాస్‌గౌడ్, పిల్లలమర్రి వీరస్వామి, ఇమ్రాన్, గంధసిరి వీరన్న, కాగితాల నరేందర్, ఇమ్రాన్, నాగరాజు, కడియం వెంకన్న, నాగభూషణం, అస్మత్, కొండ నాగేశ్వరావు, మోత్కూరి మొగిలి, తదితరులున్నారు.

# వరదతాకిడిలో మరణించిన తండ్రి,కూతురికి ఘననివాళి



గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:

వరదతాకిడిలో గల్లంతై మరణించిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త, గిరిజన ముద్దుబిడ్డ డాక్టర్ నూనావత్ అశ్విని, తండ్రి మోతిలాల్ భౌతికదేహాలను గిరిజన లంబాడ ఐక్యవేధిక రాష్ట్రఅద్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ సందర్శించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. గతరెండు రోజులుగా వర్షాలు కురుస్తుండగా ఖమ్మంజిల్లా సింగరేణిమండలం, గేట్‌కారెపల్లి గంగారం తండాకు చెందిన యువవ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని, తండ్రి మోతిలాల్ కారులో విమానాశ్రయానికి బయలుదేరిన క్రమంలో పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగు ఉధృతికి కొట్టుకొనిపోయి వృతిచెందిన విషయం విదితమే. గంగారం తండా గ్రామంలోని వారి సొంతనివాసంలో డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్బంగా ఆయన వారికుటుంబ సభ్యులకు తమప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. దేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్న యువ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని అందుకు బాధాకరమైన జీర్ణించుకోలేని విషయమన్నారు. వరదబాదిత కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, వరదతాకిడిలో మృతి చెందిన కుటుంబాలకు 25లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు గిరిజన కుటుంబాలకు 5ఎకరాల పంటభూమి, ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ప్రకృతి వైపరిత్యాలను తట్టుకునేలా ముందస్తు ప్రణాళికలతో ప్రత్యేక జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాలను అభివృద్దికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయమార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, గార్లమండల సిపిఎం కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, అశోక్‌నాయక్, లెనిన్, పోచారం మాజిసర్పంచ్ భూక్య మోతిలాల్, గణేష్‌నాయక్, పలుపార్టిలు, కులసంఘాలనాయకులు, తదితరులున్నారు.

# పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్2,ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులకు పంట నష్టం జరుగడంతో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల పంటపొలాలను పరిశీలించారు. మండలంలోని గుమ్ముదూరు, జమాండ్లపల్లి గ్రామాల్లో మునిగిపోయిన పంటలను ఎడిఏ శ్రీనివాస్, ఎవో తిరుపతిరెడ్డిలతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు అందుబాటులో ఉండి పంటల సరళిని తెలుపాలని కోరారు.

## బయ్యారం మండలంలో సీతక్క పర్యటన

బయ్యారం,సెప్టెంబర్2,ప్రభాతవార్త

మండలంలోని వరదప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క మానుకోట ఎంపి బలరాంనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలతో కలసి పర్యటించారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు సూచించారు. వరదతో కొట్టుకపోయిన రోడ్లను యుద్ధప్రాతిపదికన మరామత్తులు చేయాలన్నారు. అనంతరం సమీక్ష జరిపారు.

# ఎవరు అధైర్యపడొద్దు

## -మంత్రి సీతక్క

మరిపెడ, సెప్టెంబర్2,ప్రభాతవార్త



గత మూడు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు మండలంలోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జిని, జలదిగ్భంధంలో ఉన్న సీతరాంతండా, ఉల్లెపల్లి గ్రామాల ప్రజలను సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క)పరిశీలించి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. వీరిని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని, వారికి కావాల్సిన సామాగ్రిని అందించాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో ప్రాణ, ఆస్తి, పశు నష్టాన్ని అంచనా వేయాలని, సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేయాలన్నారు. అధికారులు నష్టనివారణ చర్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు జారీ చేశారు. ఇల్లు కూలిపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామి ఇచ్చారు. మంత్రి వెంట డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



## శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలోకి చేరిన వర్షపునీరు

గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:



బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గత రెండు రోజులుగా కురిసిన భారివర్షాలకు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారా యణ స్వామి ఆలయంలోకి వర్షపునీరుచేరి నిలిచిపోయింది. ఆలయఅర్చకులు కాండూరి లక్ష్మీ నారా యణచారీలు యదావిధిగా సోమవారం ఆలయంలో స్వావి ంవారికి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించేందుకు వెళ్ళగా ఆలయం గర్భగుడి ఆవరణం చుట్టు వర్షపునీరు నిలిచి ఉం డటంతో ఆలయం లోపలికి వెళ్ళడానికి వీలుకాకపోవడంతో పూజలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. ఆలయం బయట డ్రైనేజి కాలువలు లేకపోవడంతో కురసిన వర్షపునీరు రోజుల తరబడి నిలిచిపోతాయని, దీంతో నిత్యపూజలకు ఆటంకం ఏర్పడుతుందని అర్చకులు, భక్తులు తెలిపారు. ఇప్పటికైనా డ్రైనేజి వ్యవస్థను సరిచేసి వర్షపు నీరు నిలువ లేకుండా చూడాలని అధికారులను కోరారు.

# అతిధి అద్యాపక పోస్టులకు ధరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, సెప్టెంబర్2 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవిద్యాసంవత్సరంలో ఖాళీగా ఉన్న ఆంగ్ల సబ్జెక్టు1 పోస్టు భర్తికి అర్హులు, అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు సోమవారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. సంబందిత సబ్జెక్టులో మాస్టర్ డిగ్రీలో జనరల్, బిసి కెటగిరి అభ్యర్థులు 55శాతం మార్కులు, ఎస్సి, ఎస్టి అభ్యర్థులు 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని, పిహెచ్‌డి, నెట్, స్లెట్, సెట్ ఉన్నవారికి ప్రధాన్యత ఇవ్వబడునని, బోధానానుభవం ఉన్నవారు సర్వీస్ సర్టిఫికెట్ ధరఖాస్తులకు జతచేయాలని పెర్కోన్నారు. కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు వేతనాలు ఇవ్వబడునని సూచించారు. ఆసక్తి అర్హత ఉన్నవారు జీరాక్సులు జతచేసి ఈనెల5 సాయంత్రం 4గం.ల లోపు ధరఖాస్తులను గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని, ఈనెల6న ఉదయం 10గం,లకు మహబూబాబాద్ పట్టణంలోని ఎన్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఆమే పెర్కోన్నారు.

# శభాష్ విద్యుత్ సిబ్బంది

## అభినందించిన సి.యం.డి

బయ్యారం,సెప్టెంబర్2,ప్రభాతవార్త


తుఫాను ప్రభావంతో గత మూడు రోజుల నుండి ఎడతేరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాకాల ఏరు ఉదృతంగా ప్రవహిస్తూ బయ్యారం మండలంలోని జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బంజరతండా గ్రామాన్ని ముంచివేసింది. ఈ ప్రాంతంలో 33కెవి లైన్ తెగి విద్యుత్‌కు అంతరాయం కలుగడంతో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించి లైన్ ఇన్‌స్పెక్టర్ సలీం, తోటి సిబ్బంది అనిల్, సురేష్, హనుమాన్, సాగర్, అశోక్, శంకర్‌లతో మరామత్తులు చేయించి పలు జాగ్రత్తలు తీసుకొని లైన్ క్లియర్ చేసి విద్యుత్‌ను అందించారు. విషయం తెలుసుకున్న సిఎండి, ఏఈ, గ్రామ ప్రజలు వారిని అభినందించారు.

# జనం గుండెల్లో...
# సంక్షేమ శ్రామికుడు వైఎస్సార్

## చిన్ననాగారంలో వర్ధంతి వేడుక

నెల్లికుదురు,సెప్టెంబర్ 2,(ప్రభాతవార్త)

సంక్షేమపథకాలు అంటే గుర్తుకొచ్చేది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. బడుగు,బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లతో గూడునిచ్చి, పెన్షన్‌తో ఆకలితీర్చిన జననేత వైఎస్సార్.వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ఎంద రికో పునర్జన్మ అందించిందన్నారు.అందుకే ఆయన ప్రజల హృదయాల్లో జననేతగా,మహానేతగాగా ముద్రించపడ్డారు.చెదరని చిరునవ్వుతో ప్రతి పేదవాడిని పలుకరించే రాజన్న కుటుంబ సభ్యులు,అభిమానులు,పార్టీ కార్యకర్తలను శోకసముద్రంలో ముంచుతూ తిరిగికానరానీ లోకాలను వెళ్ళిపోయారు,సంవత్సరాలు గడిచిన ఆయన చిరునవ్వు ప్రజల్లో పదిలంగానే ఉంది.తాను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో ఎంతో నిజాయితిగా,నిబద్ధతతో కృషిచేసిన వ్యక్తి వైఎస్సార్.పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం కల అనుకుంటే దాన్నిసైతం ఆరోగ్యశ్రీలో చేర్చి పేదప్రజలకు అందించి వారి కళలను సాకారం చేశారు ఆయన.విద్యార్థులు ఉన్నత చదువులు,కొనలేమని భావించిన సరస్వతి పుత్రులకు పీజు రియంబర్సుమెంట్ వరం కల్పించిన ఘనుడు వైఎస్సార్.నిరుపేద ముస్లిం యువతి,యువకులకు విద్యా ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి విప్లవాత్మక మార్పులును తీసుకోచ్చిన వ్యక్తి వైఎస్సార్.పండుటాకులకు పింఛన్ ఇచ్చి వాకి ఆకలి తీర్చారు.తినే అన్నం మెతుకుల్లో ఆయన సృష్టించిన ఇందిరమ్మ ఇండ్లలోను,తమకు పునర్జన్మ ప్రసాధించిన రాజశేఖరుడిని తలచుకుని కన్నీళ్ళుపెట్టుకుంటున్నారు.జనం కష్టసుఖాలు తెలుసుకునేందుకు ప్రజాప్రస్థానం పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి చలించిపోయి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి జలయజ్ఞంను ఆరభించిన నేత వైఎస్సార్.రైతుల ఆత్మహత్యలను చూసి ఏకకాలంలో రైతు రుణాలను మాఫీచేసి రైతుల కుటుంబాలలో వెలుగులు నింపిన నేత మహానేత వైఎస్సార్.ప్రజల సమస్యలను తెలుసుకుని వారి కష్టాలను తీర్చడానికి చేపట్టిన చిత్తూరు జిల్లా రచ్చబండ కార్యక్రమంలో 2009 సెప్టెంబర్ 2న పాల్గొనడానికి కారుమబ్బులను సైతం లెక్కచేయకుండా వెళ్ళి కానరాని లోకానికి వెళ్ళిన చిరస్మరణీయుడు వైఎస్సార్ ఆయను స్మరించుకుంటూ ఆయన అభిమానులు,కార్యకర్తలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకను మండల కేంద్రంలో సెప్టెంబర్ 2న వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పట్టణశాఖ నెల్లికుదురు అధ్యక్షులు రత్నపురం యాకయ్య,మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మౌనేందర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ...వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనియాడారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వరిపెల్లి పూర్ణచందర్,ఓబిసి మండల అధ్యక్షులు ఆకుల నర్సయ్య,మాజీ ఎంపిటీసి గుగులోతు నరేష్,మండల నాయకులు మల్లేష్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు పెరుమాండ్ల సాగర్,గ్రామ ఉపాధ్యక్షులు ఎచ్ రవి,గ్రామ ప్రధాన కార్యదర్శి ఆకుల నాగయ్య,సీనియర్ నాయకులు వరిపెల్ల మల్లయ్య,డా.ఆవుల వెంకటేశ్వర్లు,మామిడాల లోకేష్,రత్నపురం భద్రయ్య,చంద్రునాయక్,గార రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త)

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



తహశీల్దార్ నాగరాజు అన్నారు.సోమవారం మండలంలోని పెద్దనాగారం రాయి బంధం చెరువు,రామన్నగూడెం చెరువు,ఆకేరువాగు వరద ప్రవాహాన్ని,వరదతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు.అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ....రెండు రోజులు వర్షప్రభావం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ యాకయ్య,ఆర్ఐ అఖిల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వరధ బాదితులకు తక్షణ సహాయం అందించాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త)

మండలంలోని రావిరాల గ్రామంలో వరద ముంపుకుగురై నష్టపోయిన బాదితులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని కోరుతూ జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద బాస్కర్ మంత్రి సీతక్కకు



రావిరాల గ్రామంలో మాలమహానాడు నాయకులతో కలిసి వినతిపత్రం అందచేశారు.ముంపుకు గురైన రావిరాల గ్రామంలో మాల,మాదిగ,బిసి వాడల్లో మాలమహానాడు ఆధ్వర్యంలో బాదిత కుటుంబాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ఇండ్లు కూలిన వారికి తక్షణమే ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయాలని,వర్షానికి ధ్వంసమైన రోడ్లను,తెగిన చెరువుకట్టలను తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రతిపాదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్,మీడియా ఇంచార్జీ శ్రీకాంత్,గ్రామశాఖ అధ్యక్షులు ఆరే ఐలయ్య,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

దంతాలపల్లి, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త)

రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న డిమాండ్ చేశారు.సోమవారం ఇటీవల కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతుల పోలాలను,పెద్దముప్పారం శివారు ఆకేరువాగు నీటి ఉద్భతిని సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. .మండలంలోని పెద్దముప్పారం గ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పెద్దగ్రామపంచాయతీ అని,అప్పటినుండి ఇప్పటివరకు ఆకేరువాగుకు వరదలు వచ్చినప్పుడల్లా విద్యుత్‌తోపాటు పలు సమస్యలు నెలకొంటున్నాయని,స్థానిక ఎమ్మెల్యే డా.రామచందర్‌నాయక్,ఎంపి బలరాంనాయక్‌లు ప్రత్యేక చొరువ తీసుకుని అధికారులతో సర్వే చేయించి వరదల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని,పెద్దముప్పారం గ్రామ సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.



# వరుద తాకిడికి గురైన పంటల పరిశీలన

దంతాలపల్లి, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త)

ఇటీవల కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను మండల



కేంద్రంతోపాటు మండలంలోని గున్నెపల్లి,కుమ్మరికుంట్ల,పెద్దముప్పారం ,తూర్పుతండ గ్రామాల్లో నీట మునిగిన వరి,పత్తి తదితర పంటలను ఏఈఓ దీక్షిత్ పరిశీలించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ. .మండలంలో సుమారు 250 ఎకరాల వరి,50 ఎకరాలకు పైగా పత్తిపంట నీట మునిగినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు.

# అకాల వర్షం.. అపార నష్టం

చిన్నగూడూరు,సెప్టెంబర్2,(ప్రభాతవార్త)

మండలకేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అపార నష్టం సంభవించింది. మండలకేంద్రంలో ఉన్న ఆకేరు వాగు ఎన్నడు లేని విధంగా ఉగ్రరూపంలో వరధ రావడంతో ఆకేరువాగుపై నిర్మించిన వంతెన రహదారి మార్గం కొట్టుకపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. అదేవిధంగా అనేక గ్రామాల్లో చెరువులు తెగిపోవడం వలన ఒక ప్రాంతం నుండి మరోక ప్రాంతానికి రవాణా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నగూడూరు నుండి ఉగ్గంపల్లి, విస్సంపల్లి గ్రామంలో చెరువు తెగిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిన్నగూడూరు నుండి గుండంరాజుపల్లి, పగడిపల్లి గ్రామాలకు వెళ్లకుండా జెన్నెల వాగు ఉదృతంగా ప్రవహిస్తుంది. జయ్యారం గ్రామంలో చెరువు తెగిపోవడంతో ఆ గ్రామం నుండి వేరే గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



# జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలి



దంతాలపల్లి, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త)

ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపద్యంలో వరదలు వస్తున్నందున జర్నలిస్టులు అత్యుత్సహాం ప్రదర్శించి పోటోలు, విడియోల కోసం ప్రమాధాలు తెచ్చుకోవద్దని జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షులు నిరంజన్ ఓ ప్రకటనలో తెలిపారు.

# పంట చేలలో నిలిచిన నీటిని బయటకు తీయాలి

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



భారీ వర్షాల నేపథ్యంలో వరి పొలాల్లో, మక్కజొన్న, ప్రత్తి చేల్లో నిలిచిన నీటిని రైతులు తొలిగించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల సూచించారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం జిల్లా వ్యవసాయాధికారి పర్యటించి పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పలు సూచనలు చేసారు. అధిక వర్షం వల్ల పత్తి మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉందని దీనిని అధిగమించడానికి మొక్కల వయసును బట్టి పొటాషియం నైట్రేట్ లేదా మూడు పంతొమ్మిదులు మందులను పిచికారి చేయాలని తెలిపారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని, త్వరలో పంట నష్టం అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. డిఎఒ వెంట స్థానిక మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్, ఎఇఒలు ఉన్నారు.

# గూడూరులో వైఎస్సార్ వర్ధంతి

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుతో పాటు చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, మాదాసు రమేష్, ఎలమందల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గుండెంగ గ్రామంలో కూడా అక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈమేరకు గ్రామంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కందిక దామోదర్, తేజావత్ కిషన్, కందిక కృష్ణ, బోడ బోజి, ఉప్పలయ్య, శంకర్, రబ్బాని, హనుమ, రాజు, సూరయ్య, అరుణ్‌కుమార్, బాలు, ఈర్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గురుకులంలో వైద్య శిబిరం

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులంకు చెందిన 230 మంది బాలికలకు వైద్య పరీక్షలు జరిపారు. చిన్నచిన్న రుగ్మతలతో బాధ పడుతున్న 34 మంది బాలికలకు సంబంధిత మెడిసిన్ అందజేసారు. ఇందులో జ్వర పీడితులుగా ఉన్న ఐదుగురు బాలికలకు మలేరియా, డెంగీ ఆర్‌డిటి టెస్టులు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా బాలికలతో నిర్వహించిన సమావేశంలో వర్షాకాలంలో పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కలిగించారు. గురుకులంలోని స్టోర్‌రూం, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించి గురుకులం నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. అనంతరం మండలంలోని వెంగంపేట గ్రామంలో కూడా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాల్లో అయోధ్యాపురం వైద్యాధికారిణి బి యమున, డిపిఎంఒ లవరాం, హెచ్ఇఒ లోక్యా, హెచ్‌ఎలు సర్దార్‌బాబు, నరేందర్‌రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన

# కేసముద్రంలో మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే పర్యటన

*కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కేసముద్రంలోని వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క, మానుకోట ఎంపి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్‌లు సోమవారం పరిశీలించారు. పట్టణంలో ముంపుకు గురైన వివిధ కాలనీలు, హైస్కూల్ రోడ్డు, అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న పరిస్థితిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టేందుకు సిద్దంగా ఉందని, ఎవరు కూడా అధైర్య పడాల్సిన పని లేదన్నారు. వర్షాలకు కూలిపోయిన ఇళ్ల స్థానాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వర్షాల నేపథ్యంలో ఇప్పటికే జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి దృష్టికి వచ్చిన సమస్యలను వెంవెంటనే పరిష్కరించడం జరుగుతున్నదన్నారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ అలివేలు, సంబంధిత అన్ని విభాగాల అధికారులు ఉన్నారు.




# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మంత్రి

*గంగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



గంగారంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను పంచాయత్‌రాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క సోమవారం సందర్శించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి తన పర్యటనలో భాగంగా సోమవారం గంగారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో బాలికలకు తయారు చేస్తున్న వంటలను పరిశీలించి రుచి చూసారు. తరగతి గదులు, డార్మెటరీ హాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులతో మాట్లాడిన మంత్రి సీతక్క ఆశ్రమ పాఠశాలలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేసారు. అనంతరం కొత్తగూడ శివారు ముసలమ్మ వాగు దాటే ప్రయత్నంలో ప్రమాదానికి గురై పోలీసుల సహకారంతో ప్రాణాలతో బయట పడ్డ గంగారం గ్రామానికి చెందిన చుంచ శివను కూడా మంత్రి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మత్రి వెంట స్థానిక నాయకులతో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

# కోమట్లగూడెంలో వైఎస్సార్ వర్ధంతి

*గంగారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో సోమవారం దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్య ంలో నిర్వహించారు. ఈ సం దర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పి ంచారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సిఎంగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండోరోజు కూడా కొనసాగిన పాకాల వాగు ఉధృతి

*గూడూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

గూడూరు శివారులోని పాకాల వాగు ప్రవాహ ఉధృతి సోమవారం కూడా కొనసాగింది. వాగు నీరు వంతెనపై నుండి పొంగి ప్రవహిస్తుండడంతో రెండవ రోజు కూడా అక్కడ అధికారులు, పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఇటీవల రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చెరువులు, వాగులు పొంగి ప్రవహించిన నేపథ్యంలో పాకాల వాగు ప్రవాహ ఉధృతి కూడా ఒక్కసారిగా పెరిగింది. దీంతో శనివారం అర్ధరాత్రి నుండే గూడూరు శివారులోని పాకాల వాగు వరద వంతెనపై నుండి పొంగి ప్రవహించింది. దీంతో ఆదివారం ఉదయం నుండి ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అధికార యంత్రాంగం ఈ ప్రాంతంలో నిఘా పెంచింది. రెవెన్యూ, పంచాయతిరాజ్, ఐబి అధికారులు వాగు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించగా పోలీసులు ఆదివారం ఉదయం నుండి సోమవారం రాత్రి వరకు వాగు వద్ద కాపలా ఉండి వాగు నీటివైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్ కూడా ఆదివారం సాయంత్రం పాకాల వాగు ప్రవాహ ఉధృతిని పరిశీలించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా సోమవారం మండలంలో వర్ష ప్రభావం అంతగా లేనప్పటికీ మండల అధికారులు ఆరోజు కూడా గ్రామాలలో పర్యటించి పరిస్థితులను పర్యవేక్షించారు. పట్టణంలోని సిహెచ్‌సిని సందర్శించి వైద్యులతో మాట్లాడి రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

# పోలీసుల సేవలను అభినందనీయం

*కేసముద్రం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*

భారీ వర్షాల కారణంగా కేసముద్రం రూట్‌లోని రైల్వే ట్రాక్ ఇరువైపుల ధ్వంసం అయిన నేపథ్యంలో సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులను ఒక పెద్ద ప్రమాదం నుండి కాపాడడంలో ఆర్పీఎఫ్, రైల్వే పోలీసులు వ్యవహరించిన తీరు అభినందనీయమని ఈ ప్రాంత వాసులు అభినందిస్తున్నారు. ఆగిన రైలులోని ప్రయాణీకులకు స్థానికులు, స్వచ్ఛంద సంస్థల వారు సమకూర్చిన ఆహార పదార్థాలను ప్రయాణీకులకు అందించి భోజనం విషయంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటూ తమ వంతు కర్తవ్య నిర్వహణలో వారు కృతకృత్యులయ్యారు. ఇదే సమయంలో ప్రయాణీకుల యోగక్షేమాల గురించి సికింద్రాబాద్ రైల్వే డిఎస్పి స్మితబెనర్జీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఏ ఒక్క ప్రయాణీకుడికి కూడా ఇబ్బంది కలగకుండా అవసరమైన రీతిలో స్పందించాలని రైల్వే పోలీసులను అప్రమత్తం చేసారు. ఇదిలా ఉండగా ధ్వంసమైన రైల్వే ట్రాక్ పునరుద్దరణ పనులకు యుద్ధ ప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. ఆగిపోయిన రైళ్లలోని ప్రయాణీకులను వారివారి గమ్య స్థానాలకు చేర్చేందుకు 50 బస్సులలో వారిని కాజీపేట జంక్షన్‌కు తరలించారు. సహాయక చర్యలు చేపట్టిన ఆర్పీఎఫ్ పోలీసులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సిఐ కృష్ణరాజు, గోపాల్, డిఆర్ఎం కుమార్‌జైన్ పాల్గొన్నారు.



# అధికారులు అంకితభావంతో సేవలందించాలి

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర మంత్రి సీతక్క



**మహబూబాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అధికారులు అంకితభావంతో, సేవాదృక్పథంతో సేవలందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి సరఫర, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలను ఎంపి బలరాంనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్యే మురళినాయక్‌లతో సోమవారం మంత్రి పర్యటించి పరామర్శించి వరధ బాధితులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సామాన్య ప్రజలకు, రైతులకు వర్షాల ప్రభావం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు, వాగులు, ప్రమాధస్థాయిలో ఉండడం వల్ల ప్రజలు అటువైపు వెళ్లకుండా పోలీస్ సిబ్బంది చూడాలని సూచించారు. సామాన్య ప్రజలకు నిత్యవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సామాజిక మాద్యమాల ద్వారా అధికారులను అలెర్ట్ చేయాలన్నారు. నిరంతరాయంగా పగలు, రాత్రి ప్రజలకు సమాచారం చేరవేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలెవల్, మండల లెవల్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మండల తహశీల్దార్, ఎంపిడివో అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతి మండల కేంద్రాల, గ్రామాలలో విద్యుత్, రవాణా, రోడ్డు, ఆస్థి,ప్రాణనష్టం, పశునష్టంపై అధికారులు అలెర్ట్‌గా ఉండాలని లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్ధేశం చేశారు. జిల్లాస్థాయిలో 5మెన్ కమిటీ వేసి విపత్తు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలకై కట్టుదిట్టమైన ప్రణాళికలు తయారుచేసుకోవాలని, సీజనల్ వ్యాదులు ప్రభలకుండా చూడాలన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి అందరు అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసిన వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో సెప్టెంబరు మాసం మొత్తం చేపట్టే రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. సోమవారం జిల్లాలోని కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో మహిళలు, శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌భాషా అధ్యక్షతన ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సీడపీఓలకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీనుంచి 30వ తేదీ వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోషణ్ మాహ్ ప్రాముఖ్యతపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. 3వ తేదీ నుంచి 30వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, దీనిపై యాక్షన్‌ప్లాన్ రూపొందించాలని, ఇందులో భాగంగా అంగన్‌వాడీ చిన్నారుల బరువు, ఎత్తు, కొలతల నివేదికను వారంలోగా అందించాలన్నారు. పూర్తి నివేదికను ఈనెల 28వ తేదీవరకు సమర్పించాలని ఆదేశించారు. ఆశాలు, ఏఎన్‌ఎంలు తక్కువ బరువు ఉన్న చిన్నారుల ఇండ్లను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు తాగునీరు, చేతుల శుభ్రత శానిటేషన్, న్యూట్రీషన్‌పై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పిల్లకలు ఆటల పోటీలు నిర్వహించాలని, రక్తహీనతపై మెడికల్ క్యాంపు ఏర్పాటుచేయాలని, ఆరునెలల చిన్నారులకుఅన్నప్రాసన కార్యక్రమం నిర్వహించాలన్నారు. బాలింతలు, గర్భిణీలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగామన కల్పించాలన్నారు. సెక్టార్‌స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం రాష్ట్రీయ పోషణ్ మాహ్ గోడపత్రికను సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లాసంక్షేమ అధికారి జయంతి, డీఈవో రాము, డీఐఓ స్వర్ణలత, డీఏవో రామారావునాయక్, డీసీఎస్ఓ సరస్వతి, ఏఈ ఇంజనీర్ చామంతి, సీడీపీఓలు రమాదేవి, ఫ్లోరెన్స్ మెడికల్ అధికారి శ్రీలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



# రామప్పలోకి వచ్చి చేరుతున్న వరద నీరు

## 31 ఫీట్లకు చేరిన రామప్ప నీటి మట్టం

**వెంకటాపూర్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సులోకి వరద నీరు వచ్చి చేరుతుండటంతో చెరువులో నీటి మట్టం పెరుగుతుంది. ఈ వర్షాకాలం సీజన్‌లో భారీ వర్షాలకు కురువకపోవడంతో చెరువులో నీటి మట్టం 28 ఫీట్లు మాత్రమే ఉంది. అప్పుడప్పుడు కురిసిన వర్షాలకు చెరువులోకి కొద్దిపాటి నీరు చేరడంతో నీటి మట్టం ఎక్కువ మొత్తం చేరలేదు. దీనితో రామప్ప ఆయకట్టు రైతులు ఆందోళన చెందారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మేడివాగు, రాళ్లవాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో చెరువులోకి వరద నీరు చేరుతుంది. ప్రస్తుతం చేరిన వర్షాల వరద నీరు చేరడంతో రామప్ప నీటి మట్టం ప్రస్తుతం 31 ఫీట్లకు చేరుకుంది.

# ప్రమాదపు టంచుల్లో కాకయకుంట చెరువు..!

## చెరువుకు బుంగపడి వృధాగా పోతున్న నీరు

## ఆందోళనలో మల్లంపల్లి రైతులు

**పాలకుర్తి, సెప్టెంబరు2 ప్రభాతవార్త :**



పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన కాకాయకుంట చెరువుకు బుంగపడి సాగునీరు వృధాగా పోతుంది. దీంతో మల్లంపల్లి గ్రామ రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు అధికారులకు చెప్పిగా పైపింగ్ యాక్షన్ ద్వారా నీరు పోతున్నదని, దీని మరమ్మతులు నీళ్ల లేనప్పుడు నల్లని మట్టితో పాజిటివ్ కటాఫ్ వాల్ వేయాలని అన్నారన్నారు. ప్రస్తుతం తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియచేశారన్నారు.

# పలు అభివృద్ధి పనులపై ఓరుగల్లుకు సీఎం రేవంత్ రాక

## ముందస్తుగా అధికారులతో సీఎం ప్రత్యేక కార్యదర్శి సమీక్ష



**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర ప్రతిపాదిత అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి సమీక్షించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 9వ తేదిన జిల్లా పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కుడా ఆధ్వర్యంలో చేపడుతున్న కాళోజి కళాక్షేత్రం, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియ, వరంగల్ బస్టాండ్ నిర్మాణం, అండర్ గ్రౌండ్, డ్రైనేజీ వ్యవస్థ, స్మార్ట్ సిటీ ఎయిర్పోర్ట్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రతిపాదిత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు ఆక్సిజన్ పార్క్, వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతిపై హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్వినీ తానాజీ వాకడేలతో పాటు కూడా మున్సిపల్, ఆర్‌అండ్‌బి సాగునీటి పారుదల, రెవెన్యూ, తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. అదేవిధంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ వరంగల్ జిల్లాలో చేపట్టిన చేపట్టనున్న ప్రతిపాదిత అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, హనుమకొండ నర్సంపేట ఆర్డీవోలు వెంకటేష్, కృష్ణవేణి, ఆర్‌అండ్‌బి ఈఈ సురేష్‌బాబు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్‌ఓ

## సీజనల్ వ్యాధుల పట్ల - అప్రమత్తంగా ఉండాలి... జిల్లా వైద్యాధికారి అప్పయ్య

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

మండలంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లం అప్పయ్య ఆకస్మిక తనిఖి నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా వాతావరణ మార్పుల వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫివర్‌కి సంబంధించిన ఫార్మసీలో మెడిసిన్స్ ఉన్నాయా అని జిల్లా ఫార్మసిస్ట్ వినోద్‌ని అడిగి తెలుసుకున్నారు. సరిపడ ఫార్మసీలో ఒకవేళ మెడిసిన్ లేకపోతే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని డిఎం అండ్ హెచ్‌ఓ అన్నారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తమ పరిసరాలలో ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. సీజన్ వ్యాధులైన డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ డబల్ టైఫాయిడ్, వైరల్ ఫివర్‌ల గురించి హాస్పిటల్లో ఉన్న పేషంట్లకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంటూ, తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అలాగే భోజనానికి ముందు మలమూత్ర విసర్జన తరువాత చేతులు శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఇంటి ఆవరణంలో ఇంటి చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా, ఇండ్ల వద్ద ఉన్న రోడ్లలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. సీజన్లో వచ్చే డయేరియా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ డబల్ టైఫాయిడ్, వైరల్ ఫీవర్ ల వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వీటి గురించి అవగాహన బాగా లేదన్న అనారోగ్య సూచనలు కనబడిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, చికిత్స తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో పసర ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ మధు, ఏఎన్‌ఎంలు సంధ్య, ఫార్మసిస్ట్ శారద, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, ఎల్ హెచ్ నరసింగరావు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**సుందరయ్య నగర్‌లో ఆరోగ్య కార్యకర్తల అవగాహన :**

పసర సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న సుందరయ్య నగర్‌లో ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆశా కార్యకర్తలు మాదేవి,సుజాత, శ్యామల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వేనిర్వహిస్తూ అవగాహన కనిపించారు. సోమవారం సుందరయ్య నగర్ కాలనీలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మధు ఆదేశాల మేరకు సిబ్బంది 50 కుటుంబాలకు ఫీవర్ సర్వే నిర్వహించి స్థానిక ప్రజలకు మందులు పంపిణీ చేశారు. ప్రజలు ఈ వర్షాకాలం సీజన్‌లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్న తమను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుందరయ్యనగర్ వాసులు, సువర్ణ, అచ్చమ్మ, మల్లయ్య, సత్తమ్మ, ముత్తక్క పాల్గొన్నారు.





# విడవని వర్షం... కదలని జనం..

## -స్థంబించిపోయిన వ్యవసాయ పనులు

పరకాల- ప్రభాతవార్త:

పరకాల డివిజన్‌లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం స్థంబించిపోవడంతో పాటు వ్యవసాయ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఇంట్లో నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో పత్తి పంట నీట మునిగి రైతులకు నష్టం వాటిల్లింది. రైతులు తమ పొలాల్లోకి వెళ్లి పనులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. ఓ వైపు వరి నారులు ఎదిగి నాటు వేసుకోవడానికి సిద్దంగా ఉండగా, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు వ్యవసాయ పనులు మూలనపడ్డాయి. నార్లు ఎదిగి ముదిరిపోయే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా పత్తి పంటను సాగు చేసుకున్న రైతులకు పత్తికి మందు వేయాలన్నపై మందు కొట్టుకోవాలని విడవకుండా వర్షం పడుతుండడంతో ఏ పనులు చేసుకోకుండా రైతులు ఇంటి వద్దనే ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పలు రోడ్లు బురదమయమై రవాణా అస్తవ్యస్తమైంది. ఈ వర్షాలు మరో రెండు రోజులు కురుస్తాయని వాతావరణ శాఖ చెప్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులుగా కురుస్తున్న ఈ వర్షం రైతు జీవితాల్లో నష్టాన్ని నింపింది. దీంతో ఏం చేయాలో పాలుపోక రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించేలా అధికారులు సర్వే నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

అయితే వర్షాకాలం కావడంతో పరకాల పట్టణంలో ప్రణాళికా విరుద్దంగా నిర్మించిన అక్రమ కట్టడాలు ఇష్టారాజ్యాంగా రూపొందించిన లేఅవుట్‌ల ఫలితంగా వర్షపు నీరు ఎక్కడికక్కడే పోటెత్తడంతో అన్ని వార్డులు, చెరువులను తలపిస్తున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఉండటంతో జోరుగుగా కురుస్తున్న వర్షాలకు వివిధ కానీల నుంచి పోటెత్తిన నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. పట్టణ వాసులు రాకపోకలు సాగించాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇటువంటి పరిస్థితులపై పాలకులు, ప్రజాప్రతినిధులు ప్రణాళికబద్దంగా వ్యవమరించి మున్ముందు నీరు నిల్వ ఉండకుండా మరిన్ని జాగ్రత్తలు పాఇంచాలని పరకాల పట్టణ వాసులు వేడుకుంటున్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

పరకాల పట్టణానికి చెందిన ముక్క వెంకట్రాజ్యం గత కొద్ది



సంవత్సరాలుగా పరకాల పట్టణంలో ఆడిటర్ నిప్పని సత్యనారాయణ కార్యాలయంలో అకౌంటెంట్‌గా విధి నిర్వాహణ నిర్వహిస్తున్నాడు. కొద్ది రోజులుగా ముక్క వెంకటరాజం అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈ మేరకు పరకాల బిఆర్ఎస్ నాయకులు నిప్పని సత్యనారాయణ కుంకుమేశ్వరస్వామి, ఆలయ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చేకూర్చారు.

# అంటు వ్యాధులు వ్యాపిస్తాయి అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

వర్షాలు తగ్గుతున్నందున అంటువ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు.



సోమవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో వాడుకలో లేని వ్యవసాయ బావిని పరిశీలించారు. బావి వడుకలో లేనందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉండడంతో బావిలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో వాడుకలో లేని గ్రామం సమీపంలో ఉన్న గ్రామాలలో వాడుకలో లేని గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావులు, మురికి గుంటలు, పెంట గుంతలు వెంటనే పూడ్చాలని సూచించారు. ప్రజలు కూడా డెంగ్యూ, టైఫాయిడ్ వైరల్ జ్వరాలు పెరుగుతున్నందున ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి వడపోసిన మంచి నీళ్లను తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో బదావత్ భద్రయ్య, సూపర్‌వైజర్ రామేల్, వైద్య సిబ్బంది సరియా, క్రాంతి, ఆశా కార్యకర్తలు సాలమ్మ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

## -కాంగ్రెస్ నేతలు

పరకాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మాజీ సీఎం, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నేతలు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో వైఎస్సాఆర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళ్లర్పించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్ అడుగు జాడల్లో నడపాలని అన్నారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చేరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. వైఎస్ఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి పేద వాడి ఇంటికి ఏదో ఒకటి చేరిందని అన్నారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, పావలా వడ్డీ రుణాలు వంటి సంక్షేమ పథకాలతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వైయస్సార్ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. ఉమ్మడి జిల్లాలో భారీ సాగునీటికి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన ఘనత వైయస్సార్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాదారం సొసైటి మాజీ చైర్మన్ సీఇయర్ నాయకులు పూజారి సాంబయ్యగౌడ్, పరకాల పట్టణ కాంగ్రెసన అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, పరకాల మాజీ సర్పంచ్ రూపచందర్, కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, ఎస్సీ సెల్ అద్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సోషల్ మీడియా ఇంచార్జి రెండవ వార్డు బొచ్చు జెమిని, మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు పసుల విజయ, మాజీ వార్డు మెంబర్ లక్కం వసంత, కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, డా. మడికొండ శ్రీను, మెరుగు శ్రీశైలం, జాఫర్ రిజ్వి, బుర్ర రాజమౌళిగౌడ్, మడికొండ సంపత్, గొట్టె రమేష్, బొచ్చు రవికుమార్, పసుల భద్రయ్య, జిల్లెల్ల కోమల, దామ రజిని, నెట్టే బాలరాజ్, దూలం వేణు, ఎండి అలీ, సిలివేరు రాఘవ, బొచ్చు రమేష్, జూపాక కిషన్, మరుపట్ల సమ్మయ్య, చుక్క శాంతికుమార్, ఏకు పాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో వృద్దురాలు మృతి

దుగ్గొండి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో వృద్దురాలు మృతిచెందిన సంఘటన మండలంలోని గుడిమహేశ్వరం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మృతిరాలి బందువులు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుడిమహేశ్వరం గ్రామానికి చెందిన కూరతోట ప్రమీళ(60) అనే వృద్దురాలు మృతిచెందారు. స్విచ్ ఆన్‌చేస్తున్న క్రమంలో విద్యుత్ బోర్డు వైరు ఎడమచేతికి తగిలి ప్రమాదవశాత్తు షాక్‌కు గురైందన్నారు. వెంటనే గమణించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరళిస్తుండగా మృతిచెందిందన్నారు. కుమారుడు రామస్వామి ఫిర్యాదు మేరకు శవపంచనామా అనంతరం పోస్టుమార్టంకు తరళించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నారన్నారు.

## కన్నుల పండుగగా శ్రీకృష్ణుడి ఊరేగింపు వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో శ్రీకృష్ణుడి ప్రతి ఊరేగింపు వేడుకలు సోమవారం కన్నుల పండుగ జరిగాయి. జ్ఞానవేదిక ప్రభోధ సేవా సమితి సిద్దాంతం వారి ఆధ్వర్యంలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఊరేగింపు కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందుకోసం భక్తులు తరళివచ్చి స్వామివారిని దర్శించుకొని తన్మయత్వం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఓంప్రకాష్, ఆచారి హనుమయ్య, కృష్ణచారి, కిరణ్‌చారి, విక్రం రావణ్‌చారి, త్రైత శ్రీ సరస్వతి, రాజు, కృష్ణవేణి, పద్మ, శరత్, అనిల్, రమస్వామి, పాల్గొన్నారు.

## 14 సంవత్సరాల తర్వాత కలుసుకున్న శ్రీచైతన్య హైస్కూల్ స్టాఫ్

నర్సంపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

2000 సంవత్సరం నుండి 2010 వరకు పనిచేసిన శ్రీచైతన్య హైస్కూల్ స్టాఫ్ నర్సంపేటలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఎంతో మందిని జీవితంలో ఉన్నత స్థానంలో నిలబెట్టిన ఉపాధ్యాయులు ఈ రోజు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడం జరిగింది. ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకొని విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రోత్సహాన్ని గుర్తు చేసుకున్నారు. గణేష్, స్వరూప, జయ, శైలజ, సురేష్, శ్రీను, ప్రకాష్, రాజు, నాగరాజు, మల్లికార్జున్, ఉపాధ్యాయులు, స్కూల్ వెహికల్ డ్రైవర్ ముజాహుద్దీన్ పాల్గొన్నారు.



## బిజెపి మండల అధ్యక్షుడిగా రంజిత్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ చెన్నారావుపేట మండల నూతన అద్యక్షుడిగా మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన దుంక దువ్వ రంజిత్ నిజమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ నియమామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అద్యక్షుడు మాట్లాడుతూ అందరి సహకారంతో మండలంలో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తామన్నారు.



కాగా తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించడం పట్ల జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్‌కి జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్‌రెడ్డికి, మండల నాయకులకు, కార్యకర్తలకు అభిమానులను కృతజ్ఞతలు తెలిపారు. కాగా నూతన అధ్యక్షుడిగా నియమించబడిన రంజిత్‌ను కార్యకర్తలు అభినందించారు.